
4th ANNIVERSARY CELEBRATIONS

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

ఏఐ బాబాయ్ వచ్చేస్తున్నాడు.. మన కొలువులకు ఎసరేనా?


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 23 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 81/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## ఏపీ నుంచి రాజ్యసభకు
# మంద కృష్ణమాదిగ?

**ముఖ్యమంత్రి చంద్రబాబును ఆత్మీయ ఆలింగనం చేసుకుంటున్న మంద కృష్ణ మాదిగ**

**సీఎం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర పరిపాలన వ్యవహారాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును షాతో పంచుకున్నట్లు తెలిసింది.**

**దిల్లీ:** సీఎం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర పరిపాలన వ్యవహారాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును షాతో పంచుకున్నట్లు తెలిసింది. వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి జరగనున్న ఎన్నికపైనా చర్చించినట్లు సమాచారం. ఈ స్థానాన్ని భాజపాకు వదిలిపెడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నా, ఆ విషయాన్ని తెదేపా నాయకులు ధ్రువీకరించలేదు. అయితే, చంద్రబాబు కంటే ముందు అమిత్ షాను కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి,

..2వ పేజీలో

# అంతా జగన్ ఆదేశాలతోనే..

- **పార్టీ ఫండ్ ఎక్కువ వచ్చేలా మద్యం విధానం**
- **సిట్ విచారణలో గుట్టు విప్పిన కెసిరెడ్డి**
- **జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి ప్రతి నెలా రూ.50-60 కోట్లు**
- **మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, బాలాజీలకూ వెళ్లేవి**
- **సత్యప్రసాద్‌కు కన్ఫర్డ్ ఐఏఎస్ ఇస్తామని ప్రలోభపెట్టారు**
- **మొత్తం ముడుపులు రూ.3,200 కోట్లు**
- **బంగారం కొనుగోలు, షెల్ కంపెనీలు,**
- **స్థిరాస్తి సంస్థల ఖాతాల్లోకి మళ్లింపు**
- **ముడుపులిచ్చిన కంపెనీలకే సరఫరా ఆర్డర్లు**
- **రాజ్ కెసిరెడ్డి రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న సిట్**



**అమరావతి : విజయవాడ జీజీహెచ్‌లో పరీక్షల అనంతరం రాజ్ కెసిరెడ్డిని కోర్టుకు తరలిస్తున్న పోలీసులు...** వైకాపా హయాంలో అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టిలరీల నుంచి రాజ్ కెసిరెడ్డి ప్రతి నెలా రూ.50-60 కోట్ల ముడుపులు వసూలు చేసి.. ఆ మొత్తాన్ని నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలతో పాటు బాలాజీ అనే మరో వ్యక్తికి అందజేసేవారని సిట్ దర్యాప్తులో గుర్తించింది. 2019-24 మధ్య ఇలా ఏకంగా రూ.3,200 కోట్ల ముడుపులు వసూలు చేసినట్లు నిర్ధారించింది. ఈ మొత్తం కుట్ర రూపకల్పన, ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్ నిర్వహణలో నాటి సీఎం జగన్‌కు ఐటీ సలహాదారుగా పనిచేసిన రాజ్ కెసిరెడ్డి కీలకపాత్ర పోషించారని తేల్చింది. ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి, అప్పటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, ఏపీఎస్ బీసీఎల్ నాటి ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి డి.సత్యప్రసాద్‌తో పాటు బాలాజీ అనే వ్యక్తితో కలిసి ఆయన ఇదంతా చేశారని వెల్లడించింది. ప్రభుత్వమే దుకాణాలు నడిపేలా నూతన మద్యం విధానాన్ని రూపొందించే బాధ్యతను నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డే తనకు అప్పగించారని రాజ్ కెసిరెడ్డి తమ విచారణలో చెప్పారని సిట్ పేర్కొంది.

**నెలకు రూ.50-60 కోట్లు ముడుపులు వస్తాయని లెక్కలు...** వైకాపా అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమే దుకాణాలు నిర్వహించేలా నూతన మద్యం విధానాన్ని తీసుకొస్తూ 2019 ఆగస్టు 16న ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. తర్వాత వైకాపా పెద్దలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిని డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి ఏపీఎస్‌బీసీఎల్ ఎండీగా, బెవరేజెస్ అండ్ డిస్టిలరీస్ కమిషనర్‌గా కీలక బాధ్యతల్ని అప్పగించారు. తద్వారా కొనుగోలు, విక్రయాల్లోనే కాకుండా డిస్టిలరీలు, లేబుల్ రిజిస్ట్రేషన్ సహా మొత్తం అన్నీ తమ నియంత్రణలో పెట్టుకున్నారు. ఆ తర్వాత ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్న డి.సత్యప్రసాద్.. ఎంపీ మిథున్‌రెడ్డిని తిరుపతిలో కలిశారు. తమతో కలిసి తాను చెప్పినట్లు చేస్తే 2023లో కన్ఫర్డ్ ఐఏఎస్ హోదా ఇప్పిస్తానంటూ మిథున్‌రెడ్డి ఆయనకు హామీ ఇచ్చారు. మద్యం విక్రయాలకు సంబంధించిన వివరాలు తీసుకుని వాసుదేవరెడ్డితోపాటు హైదరాబాద్‌లోని విజయసాయిరెడ్డి నివాసానికి రావాలని సూచించారు. 2019 అక్టోబరు 13న హైదరాబాద్‌లోని విజయసాయిరెడ్డి నివాసంలో సమావేశానికి హాజరుకాగా.. అక్కడ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆయన తోడల్లుడు అవినాష్‌రెడ్డి అలియాస్ సుమిత్ ఉన్నారు. అంతకు ముందు సంవత్సరాల్లో జరిగిన మద్యం విక్రయాల డేటా విశ్లేషించిన విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి నెలకు రూ.50-60 కోట్ల మేర ముడుపులు వసూలు చేసేందుకు అవకాశముందని లెక్క కట్టి, అందుకనుగుణంగా ప్రణాళిక రూపొందించారు. వాసుదేవరెడ్డితో కలిసి పనిచేయాలని విజయసాయిరెడ్డి కూడా సత్యప్రసాద్‌కు సూచించారు. కన్ఫర్డ్ ఐఏఎస్‌గా పదోన్నతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019లో ఎక్సైజ్ శాఖ సీటెల్ సాఫ్ట్‌వేర్ వినియోగించేది. రిటైల్ దుకాణాలు, ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం, డిస్టిలరీలను ఈ సాఫ్ట్‌వేర్ అనుసంధానించేది. ఆటోమేటెడ్ రిటైల్ షాప్ సేల్స్, ఇండెంటింగ్, స్టాక్ మెయింటనెన్స్, స్పేస్ మేనేజ్‌మెంట్, ఏపీఎస్‌బీసీఎల్ ఎంఐఎస్ డేటా జనరేషన్, ఆర్డర్ ఫర్ సప్లై దాఖలు తదితర అంశాల్లో ఎక్కడా మానవ ప్రమేయం లేకుండా ఉండేది. దాని తొలగించి మాన్యువల్‌గా మద్యం

..2వ పేజీలో

విజయవాడలోని ఏసీబీ కోర్టుకు వచ్చిన రాజ్ కెసిరెడ్డి.. ప్రభుత్వానికి మరింత ఆదాయం రావటమే కాక పార్టీ ఫండ్ కింద వైకాపాకు భారీగా నిధులు సమకూరేందుకు వీలుగా ఈ మద్యం విధానం ఉండేలా చూడాలని జగన్ తనకు నిర్దేశించినట్లు రాజ్ కెసిరెడ్డి చెప్పారని స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు (ఏ1) అయిన రాజ్ కెసిరెడ్డిని సోమవారం సాయంత్రం సిట్ అరెస్టు చేసింది. మంగళవారం మధ్యాహ్నం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించారు. ఆయన ఆరోగ్యం బాగానే ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించడంతో మంగళవారం సాయంత్రం ఆయన్ను విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో ఇప్పటి వరకూ తమ దర్యాప్తులో తేలిన అంశాలతో పాటు రాజ్ కెసిరెడ్డి ప్రమేయం తదితర అంశాలను సిట్ రిమాండ్ రిపోర్టులో పొందుపరిచి, న్యాయస్థానానికి సమర్పించింది. ఆయనకు రిమాండు విధించాలని కోరింది. ముడుపుల వసూళ్లకు వీలుగా మద్యం విధానం రూపకల్పనలో జరిగిన కుట్ర, దాని అమలు, ముడుపుల వసూళ్లకు అనుసరించిన విధానం, ఆ ముడుపుల సొమ్మును వైట్‌లోకి మార్చేందుకు ఏయే రూపాల్లోకి, ఎక్కడెక్కడికి ఎలా మళ్లించారు? దీని కోసం డొల్ల కంపెనీల ఏర్పాటు, హవాలా లావాదేవీలు ఎలా నిర్వహించారు? ప్రభుత్వ ఖజానాకు ఎలా నష్టం కలిగించారు? అందులో ఎవరెవరి పాత్ర ఏంటి? తదితర అంశాలన్నింటినీ రిమాండు రిపోర్టులో పేర్కొంది. ప్రధానాంశాలివీ.



## కర్ణాటక కుల గణనపై
# గందరగోళం..


**రాహుల్ గాంధీ వ్యూహం బెడిసికొట్టిందా?**

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కుల గణన రాజకీయంగా ఇబ్బందులను కలిగిస్తోంది. 'జిత్నీ ఆబాదీ ఉత్నా హక్' నినాదంతో రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన ఈ వ్యూహం, వొక్కలిగ, లింగాయత్ వంటి ప్రభావవంతమైన కులాల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ నివేదిక అమలు లేదా నిలిపివేత రెండూ కాంగ్రెస్‌కు రాజకీయ నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది. బీజేపీ ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటోంది.

2

## యూపీఎస్‌సీ విజేతలకు పవన్‌కల్యాణ్
# అభినందనలు

**అమరావతి:** యూపీఎస్‌సీ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు పలువురు విజేతలుగా నిలవడం సంతోషదాయకమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. 11వ ర్యాంకుతో ఇ.సాయిశివాని, 15వ ర్యాంకుతో బి. వెంకటేశ్ తొలి 20 మందిలో నిలవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.



## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు
# సాయం చేయండి

- **కర్నూలులో హైకోర్టు బెంచ్ త్వరగా ఏర్పాటు చేయండి**
- **పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిలో వేగం పెంచండి**
- **కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, అర్జున్‌రామ్,**
- **పీయూష్ గోయల్‌లకు సీఎం చంద్రబాబు వినతులు**
- **హోంమంత్రి అమిత్ షాతో రాజకీయ అంశాలపై చర్చ**
- **కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు వేంకటేశ్వరుడి**
- **విగ్రహాన్ని బహూకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**దిల్లీ:** ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం దిల్లీలో నలుగురు కీలక కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకొని మంగళవారం తెల్లవారుజామున దిల్లీ చేరుకున్న చంద్రబాబు ఉదయం నుంచి సాయంత్రం వరకు వరుసగా కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, హోంమంత్రి అమిత్ షాలతో సమావేశమయ్యారు. అమిత్ షాతో భేటీలో రాష్ట్ర పరిపాలన, అభివృద్ధి వ్యవహారాలతో పాటు రాజకీయ అంశాలూ చర్చకు వచ్చినట్లు తెలిసింది. తొలుత ఉదయం 10.30కి జల్‌శక్తి మంత్రి పాటిల్‌తో జరిగిన భేటీలో రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు గురించి చంద్రబాబు వివరించారు. 'కేంద్రం ప్రతిపాదిస్తున్న నదుల అనుసంధాన లక్ష్యాన్ని ఈ ప్రాజెక్టు నెరవేరుస్తుంది. దీని ద్వారా గోదావరి-కృష్ణా-పెన్నా నదీ పరివాహక ప్రాంతాలను అనుసంధానించి రాష్ట్రంలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలను తీర్చవచ్చు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తన వంతు సాయం చేయాల'ని విజ్ఞప్తిచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ కొళాయి నీరు అందించే జల్‌జీవన్ మిషన్ అమలు కాలాన్ని పొడిగించినందుకు పాటిల్‌కు ధన్యవాదాలు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన లోపాలను సరిదిద్దడంతో పాటు శాశ్వత ప్రాతిపదికన తాగునీటి వనరులను అనుసంధానించాలని, మిగిలిన గ్రామాలకు కూడా నీరందించేలా ఇప్పుడున్న ధరల ప్రకారం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో అటల్ భూజల్ యోజన అమలుపైనా చర్చించారు.



**చంద్రబాబు ముందు చూపునకు మేఘ్‌వాల్ కితాబు...** న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌ను సీఎం చంద్రబాబు ఆయన నివాసంలో కలిశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై త్వరగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దీనిపై ప్రతిపాదనలు పంపినందున కేంద్ర ప్రభుత్వపరంగా అధికారిక కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా మేఘ్‌వాల్ తన మంత్రిత్వశాఖ అధికారులకు చంద్రబాబును పరిచయం చేస్తూ 'ఆయన అన్నింటిలోనూ 25 ఏళ్ల ముందుచూపుతో ఆలోచిస్తారు. ఈనాటి ఆధునిక హైదరాబాద్ ఆయన ఆలోచనా రూపమే'నని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా అర్జున్‌రామ్ దంపతులు చంద్రబాబుకు



2లో

సూర్య



# అంతా జగన్ ఆదేశాలతోనే..

**(మొదటిపేజి తరువాయి)**

సరఫరా ఆర్డర్లు జారీ చేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. సేల్స్ ఎంట్రీలను జీఆర్‌ఓలు సి-టెల్ ప్లాట్‌ఫాంలో నమోదు చేసే విధానానికి స్వస్తి చెప్పి, ఏపీటీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంను తెరపైకి తెచ్చారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో మొత్తం మద్యం వ్యాపారం, ఉత్పత్తి, విక్రయాల్ని వారి గుప్పిట్లో పెట్టుకున్నారు. తాను చెప్పిన మద్యం సరఫరా కంపెనీలను మాత్రమే ప్రోత్సహించాలని.. 2019 డిసెంబరులో మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌లు జూబ్లీహిల్స్‌లోని శరత్‌చంద్ర ఆసుపత్రి వీధిలో ఉన్న ఓ ప్రైవేటు భవనంలో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కలిశారు. కొందరు మద్యం సరఫరా కంపెనీల ప్రతినిధులు తనను కలిశారని, ముడుపులు ఇవ్వటానికి అంగీకరించారని వారిని మాత్రమే ప్రోత్సహించాలని రాజ్ కెసిరెడ్డి సూచించారు. రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు అవినాష్‌రెడ్డి అలియాస్ సుమిత్, సజ్జల శ్రీధర్‌రెడ్డి కూడా ఆ సమయంలో అక్కడ ఉన్నారు. తనకు తెలియకుండా ఏ ఒక్క సరఫరాదారునూ ప్రోత్సహించొద్దని రాజ్ కెసిరెడ్డి వారికి నిర్దేశించారు. బేసిక్ ప్రైస్ ఆధారంగా ముడుపులు ఎంత వసూలు చేయాలనేది ఆ సమావేశంలో నిర్ణయించారు. ఆ తర్వాత నుంచి తమ కుట్ర ప్రకారం.. సత్యప్రసాద్ తన పర్సనల్ నంబరుతో మద్యం డిపో మేనేజర్లతో రోజూ వాట్సప్ కాల్‌లో మాట్లాడేవారు. ఏ బ్రాండ్లకు ఎక్కువగా ఇండెంట్ పెట్టాలి, ఏవి తక్కువ పెట్టాలి, ఏవి అసలు పెట్టకూడదు అనేది నిర్ణయించేవారు. ముసాయిదా ఇండెంట్ ప్రణాళిక రాజ్ కెసిరెడ్డి నుంచి వచ్చేది. ప్రకాశ్ ద్వారా ఏయే కంపెనీలైతే ముడుపులు ఇచ్చేవో వారికే ఇండెంట్లు జారీ చేసేవారు. 2020 జనవరిలో సంక్రాంతి తర్వాత.. రాజ్ కెసిరెడ్డి ఓ సమావేశం నిర్వహించారు. అందులో సత్యప్రసాద్, సజ్జల శ్రీధర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు. పాత బ్రాండ్లు ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ఓఎఫ్‌ఎస్‌కు కొన్ని నిబంధనలు ఉన్నాయని వాసుదేవరెడ్డి చెప్పగా.. ఆయన నుంచి ఆ అధికారాలు తీసేసి సత్యప్రసాద్‌కు అప్పగించారు. అప్పటి నుంచి రాజ్ కెసిరెడ్డి, అవినాష్‌రెడ్డిల నుంచి సత్యప్రసాద్ నేరుగా ఆదేశాలు తీసుకుని.. ఎవరికి ఎంత మద్యం సరఫరా ఆర్డర్లు ఇవ్వాలో డిపో మేనేజర్లకు ఆదేశాలిచ్చేవారు.

**ముడుపులపై మద్యం సరఫరా కంపెనీలతో చర్చ...** ప్రతి నెలా 27-30 లక్షల కేసుల ఐఎంఎల్, 7-10 లక్షల కేసుల బీరు విక్రయించేవారు. తొలుత రాజ్ కెసిరెడ్డి, ముప్పిడి అవినాష్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం సరఫరా కంపెనీలతో ముడుపుల అంశంపై చర్చించేవారు. రెండో దశలో విజయవాడలోని మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీలతో చర్చించే బాధ్యతను వాసుదేవరెడ్డి చూసేవారు. హైదరాబాద్‌లోని కంపెనీల బాధ్యతల్ని కొన్నాళ్లపాటు అవినాష్‌రెడ్డి, ఆ తర్వాత చాణక్య అలియాస్ ప్రకాశ్ చూసేవారు. వారు చర్చలు జరిపే సమయంలో మద్యం మూల ధర (బేసిక్ ప్రైస్)ను పరిగణనలోకి తీసుకునేవారు. సదరన్ బ్లూ, 9 హార్సెస్, ఆంధ్ర గోల్డ్, హెచ్‌డీ విస్కీ వంటి చీప్ లిక్కర్ బ్రాండ్లకు ఒక్కో కేసుకు రూ.150 చొప్పున ముడుపులు వసూలు చేసేవారు. దారూహౌస్, రాయల్ ప్యాలెస్, బ్రిలియంట్ బ్లెండ్ వంటి వాటికి ఒక్కో కేసుకు రూ.200 చొప్పున వసూలు చేసేవారు. మ్యాన్షన్ హౌస్, రాయల్ స్టాగ్‌లకు రూ.350 చొప్పున, టీచర్స్, 100 పైపర్స్ వంటి వాటికి ఒక్కో కేసుకు రూ.600 చొప్పున వసూలు చేశారు.

**ముడుపుల సొమ్ము షెల్ కంపెనీలు, స్థిరాస్తి సంస్థల ఖాతాల్లోకి!...** డిస్టిలరీలు, సప్లయర్లకు ప్రతి ఐదో రోజు బూనేటి ప్రకాశ్ అలియాస్ చాణక్య ఫోన్లు చేసేవారు. దర్యాప్తు సంస్థలకు దొరక్కుండా ఉండేందుకు వీపీఎన్, వీఓఐపీ సర్వీసులు, వర్చువల్ నంబర్లు, ఇంటర్నేషనల్ లైన్స్, వాట్సప్, సిగ్నల్ వంటి యాప్‌లు ఉపయోగించి ఫోన్లు చేసేవారు. ఆ వారంలో విక్రయాలకు సంబంధించి ఇవ్వాల్సిన ముడుపుల మొత్తాన్ని ముందుగా సూచించిన ప్రాంతంలో అందజేయాలని చెప్పేవారు. ఏపీఎస్‌బీసీఎల్ నుంచి తమకు పేమెంట్లు అందిన వెంటనే డిస్టిలరీలు, సప్లయర్లు వాటిని నగదు రూపంలోకి మార్చి మద్యం సిండికేట్‌కి పంపించేవారు. దర్యాప్తు సంస్థల దృష్టి మళ్లించేందుకు దానికి అనేక అక్రమ మార్గాలు అనుసరించేవారు.

1. డిస్టిలరీలు ఆ డబ్బును బంగారం లేదా బులియన్ ఖాతాల్లోకి బదలాయించేవి. రూ.వందల కోట్ల బంగారం, నగదు ముడుపులుగా చెల్లించేవి. 2. మద్యం సిండికేట్ సభ్యుల సన్నిహితులు, మిత్రులకు చెందిన స్థిరాస్తి కంపెనీలు, ఇతర వ్యాపార సంస్థల ఖాతాల్లోకి డబ్బు పంపించేవి. 3. ముంబయి, దిల్లీల్లోని ఆర్గనైజ్డ్ హవాలా నెట్‌వర్క్‌ల ద్వారా లిక్కర్ సిండికేట్ సభ్యులకు చెందిన షెల్ కంపెనీల్లోకి డబ్బు పంపేవి. భారత్ లేదా విదేశాల్లోని కంపెనీల ఖాతాల్లోకి ఆ డబ్బు వెళ్లేది. ఈ నెట్‌వర్క్ ఆర్గనైజర్లకు, గత వైకాపా ప్రభుత్వంలోని రాజకీయ నాయకులకు ఉన్న సంబంధాలేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోంది. 4. ఈఎన్‌ఏ, ఖాళీ సీసాలు, మూతలు, కార్టన్లు (అట్టపెట్టెలు) వంటి ముడి సరకు సరఫరాదారులకు వాటి వాస్తవ ధర కంటే 3-5 రెట్లు అధికంగా చెల్లించేవారు. అదనపు మొత్తాన్ని సప్లయర్లు నగదు రూపంలో వెనక్కి ఇచ్చేవారు. దాన్ని చట్టబద్ధమైన లావాదేవీగా చూపిస్తూ ఆ ముసుగులో ముడుపులు పొందేందుకు మద్యం సిండికేట్ వేసిన ఎత్తుగడ ఇది. 5. బ్రాండ్ ప్రమోషన్ పేరుతో కొంత డబ్బును నకిలీ ఖాతాలు, షెల్, సూట్‌కేస్ కంపెనీల్లోకి పంపించేవారు. దుస్తులు, బంగారు నాణేలు, గిఫ్ట్ హ్యాంపర్లు వంటివి కొన్నట్లు చూపించేవారు. దానికైన ఖర్చుగా నకిలీ ఇన్వాయిస్‌లు జారీ చేసేవారు. కానీ ఎప్పుడూ ఆ డబ్బు కొన్న పాపాన పోలేదు. దుస్తులు, బంగారు నాణేల వంటివి సరఫరా చేసే సంస్థలు.. మద్యం డిస్టిలరీలు, సప్లయర్లు తమ ఖాతాలకు బదిలీ చేసిన డబ్బులో కమీషన్ మినహాయించుకుని మిగతా మొత్తాన్ని నగదు రూపంలో వెనక్కు ఇచ్చేవి.

**ఐదు రోజులకోసారి లంచాల డబ్బు రావాల్సిందే!..** వైకాపా ప్రభుత్వంలోని అత్యున్నత స్థాయి వ్యక్తుల ప్రాపకంతో కొందరు మద్యం సిండికేట్‌గా ఏర్పడి... తమ అనుచరులు, విశ్వాసపాత్రుల్ని బెవరేజెస్ కార్పొరేషన్‌లో నియమించుకుని అక్రమాలు సాగించారు. ఏపీఎస్‌బీసీఎల్‌లో పనిచేసిన ప్రభుత్వ అధికారులు, ఇతరులు అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డారు. వారందరూ సెక్షన్ 7, 7ఏ, 8, 13(1)(బి), 13(2) కింద శిక్షార్హులు. మద్యం ముడుపుల కుంభకోణానికి ప్రధాన సూత్రధారి, అమలు చేసిందీ ముఖ్యమంత్రి జగన్‌కు ఐటీ సలహాదారుగా పనిచేసిన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి. పేరొందిన బ్రాండ్ల మద్యం సరఫరాను నిలిపేసి, ముడుపులిచ్చిన సప్లయర్ల బ్రాండ్లకే అనుమతివ్వడంలో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో పాటు వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్, మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, అప్పటి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, అప్పటి సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీలు కీలకంగా వ్యవహరించారు. ఓఎఫ్‌ఎస్‌ల జారీని రాజ్ కెసిరెడ్డి తన నియంత్రణలో పెట్టుకునేవారు. ఐదు రోజులకోసారి ఎంత మొత్తం ముడుపులు రావాలో లెక్క వేసి.. బూనేటి చాణక్య, దిలీప్, కిరణ్ తదితరుల ద్వారా వసూలు చేసేవారు.

**ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌ను బెదిరించి ఖాతాల స్వాధీనం...** ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యాన్ని బెదిరించి, వారి ఖాతాల్ని తన నియంత్రణలోకి తెచ్చుకున్నారు. వారి అనుమతి లేకుండానే ఆ ఖాతాల్ని రాజ్ కెసిరెడ్డి నిర్వహించేవారు. ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ బ్యాంకు ఖాతాల నుంచి అనేక డొల్ల కంపెనీల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసింది కూడా ఆయనే. అదాన్ డిస్టిలరీని ఏర్పాటు చేయడంలోనూ, విశాఖ, ఎస్పీవై, పీఎంకే వంటి డిస్టిలరీల్లో సుప్రీం బ్లెండ్ వంటి మద్యం బ్రాండ్లను ఉత్పత్తి చేయడంలోనూ కీలకపాత్ర ఆయనదే. ఆయన ముడుపులు వసూలు చేసి, మిథున్‌రెడ్డి తదితరులకు పంపేవారు. వరుణ్ అనే వ్యక్తిని హెడ్‌గా నియమించి మొత్తం రాష్ట్రంలో లీలా బ్రాండ్ వ్యాపారాన్ని ఆయనే నిర్వహించేవారు. మద్యం ముడుపుల ద్వారా సంపాదించిన డబ్బును ఈషణ్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్‌లో పెట్టుబడులు పెట్టారు. భారీ ఎత్తున భూములు, ఇతర ఆస్తులు కొన్నారు. ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డి... మోసం, నేరపూరిత కుట్ర, విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారు. నియమ నిబంధనలన్నీ ఉల్లంఘించి ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం! క్రైమ్ నెం 111/2022, క్రైమ్ నెం 112/2022లో దర్యాప్తు నివేదికలు, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ రిపోర్టుల ప్రకారం మద్యం నమూనాల్లో మిథైల్ ఆల్కహాల్, ఇథైల్ ఆల్కహాల్ ఆనవాళ్లు బయటపడ్డాయి. రాజ్ కెసిరెడ్డి సహా ఈ మద్యం సిండికేట్ సభ్యులు నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని అర్థమవుతోంది. రాజ్ కెసిరెడ్డి ఇతర కుట్రదారులతో కలసి అక్రమ మార్గాల్లో భారీ ఎత్తున లాభాలు మూటగట్టుకునేందుకు ఈ పన్నాగాన్ని అమలు చేశారు. మార్కెట్‌లో కొన్ని కంపెనీల బ్రాండ్లే లేకుండా చేశారు. ఏపీఎస్‌బీసీఎల్ ఉద్యోగుల్ని భయపెట్టి... ఈ మద్యం సిండికేట్ సభ్యులు తమ సొంత బ్రాండ్ల ఇండెంట్లు అసాధారణంగా పెంచేశారు. మార్కెట్‌లో వారి బ్రాండ్ల మద్యం మాత్రమే అందుబాటులో ఉండేలా చేశారు.

**రియల్ టైమ్‌లో డేటా చేరేలా ఏర్పాటు...** ముడుపుల వసూళ్ల కోసం నిరంతరం తనకు సమాచారమొచ్చేలా రాజ్ కెసిరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. విజయసాయిరెడ్డి సిఫార్సు ఆధారంగా.. డేటా ఎంట్రీ ఆపరేటర్ అనూషను ఎంఐఎస్ సెక్షన్‌లో నియమించారు. ఎంఐఎస్ సెక్షన్ నుంచి విక్రయాల డేటా తీసుకుని, రాజ్ కెసిరెడ్డి బృందానికి అందజేయటం ఆమె బాధ్యత. ఆ విక్రయాల డేటా ద్వారా ఏ డిస్టిలరీ ఎంత ముడుపులు చెల్లించాలో పట్టిక రూపొందించి సైఫ్ అనే వ్యక్తి రాజ్ కెసిరెడ్డికి పంపించేవారు. అది ఆయన అవినాష్‌రెడ్డికి చేర్చేవారు. కిరణ్‌కుమార్‌రెడ్డి, దిలీప్, ఖురేషీ, ఛిష్టి మరికొందరితో కలిసి ముడుపులు వసూళ్లు చేసేవారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడ, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-12, ఎమ్మెల్యే కాలనీ, బంజారాహిల్స్, ఖాజాగూడ సహా అనేకచోట్ల ఈ వసూళ్లకు పాల్పడేవారు. తమ ఉనికి చిక్కకుండా వీపీఎన్/ఇంటర్నేషనల్ నంబర్ల ద్వారా మాట్లాడేవారు. సిగ్నల్ వంటి యాప్‌లు వినియోగించేవారు. వసూళ్ల సొమ్మును అవినాష్‌రెడ్డి, ప్రకాశ్ ద్వారా రాజ్ కెసిరెడ్డికి అందజేసేవారు. అదాన్, లీలా కంపెనీలకు విపరీతంగా ఆర్డర్లు ఇచ్చారు. విశాఖ డిస్టిలరీస్, పీఎంకే డిస్టిలరీస్, ఎస్పీవై డిస్టిలరీస్‌ను ఆధీనంలో పెట్టుకుని ఈ బ్రాండ్లు తయారు చేసేవారు. అదే సమయంలో పాపులర్ బ్రాండ్లు... మార్కెట్‌లోకి రాకుండా నిరోధించారు. సుప్రీం బ్లెండ్ విస్కీ, బ్రిలియంట్ బ్లెండ్ విస్కీ, దారూ హౌస్ బ్రాందీ, మాన్షనల్ తిలక్ నగర్ డిస్టిలరీకి ప్రాధాన్యమిచ్చారు. పెన్నార్ రికార్డ్, మెక్‌డొవెల్ వంటి వాటిని అణగదొక్కారు. ఒకే తరహా పేర్లతో రకరకాల బ్రాండ్లు తీసుకొచ్చారు. ఈ కుంభకోణంలోని కుట్రదారులు తరచూ సమావేశమయ్యేవారు. ఏ బ్రాండ్లకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలి, వేటికి తక్కువ ప్రాధాన్యమివ్వాలనేదానిపై చర్చించేవారు. విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ధనుంజయరెడ్డిలు ఈ సమావేశాల్లో పాల్గొనేవారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఎక్కువసార్లు, అప్పుడప్పుడూ విజయవాడలోని యలమంచిలి హైట్స్ మూడో అంతస్తులో ఈ సమావేశాలు జరిగేవి. 2022 జూన్ నుంచి 2024 మార్చి వరకూ డిస్టిలరీకి అదనంగా రూ.200 కోట్లు ఇచ్చారు. దాని వల్ల అనుచిత లబ్ధి కలిగించారు. ఎస్పీవై అగ్రో ఇండస్ట్రీస్, లీలా డిస్టిలరీస్, అంబర్ స్పిరిట్స్, అదాన్ డిస్టిలరీస్, తిలక్‌నగర్ సెంటినీ, మోహన్, ఎస్ఎన్‌జే కంపెనీలకు అధిక ప్రాధాన్యమిచ్చారు. వాసుదేవరెడ్డి ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ డిస్టిలరీలకు అధికంగా చెల్లించారు. మద్యం కుంభకోణంలో 29 మంది నిందితులు.. గుర్తించిన సిట్ ఈనాడు, అమరావతి: మద్యం కుంభకోణంలో 29 మందిని నిందితులుగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ కుంభకోణంలో కీలకంగా వ్యవహరించిన కెసిరెడ్డి రాజశేఖరరెడ్డిని ఎ-1గా, వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డిని ఎ-4గా, వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డిని ఎ-5గా పేర్కొన్నారు. ఎ1- కెసిరెడ్డి రాజశేఖరరెడ్డి, ఎ2- దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎ3- దొడ్డ వెంకట సత్యప్రసాద్, ఎ4- పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి(ఎంపీ), ఎ5- వేణుంబాక విజయసాయిరెడ్డి(వైకాపా మాజీ నేత), ఎ6- సజ్జల శ్రీధర్‌రెడ్డి, ఎ7- ముప్పిడి అవినాష్‌రెడ్డి, ఎ8- బూనేటి చాణక్య, ఎ9- తుకేకుల ఈశ్వర కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎ10- ఎస్కే సైఫ్ అహ్మద్, ఎ11- ఒల్విక్ మల్టీ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ (ముంబయి), ఎ12. క్రిపాటి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (కల్బాదేవి-మహారాష్ట్ర), ఎ13- నైస్నా మల్టీవెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ (ముంబయి), ఎ14- ట్రిఫర్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ముంబయి), ఎ15- విక్సో ఎంటర్‌ప్రైజెస్ (ముంబయి), ఎ16- డికార్ట్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎ17- టెక్రో ఎక్స్‌పోర్ట్స్- ఇంపోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎ18- దీపక్ ఎంటర్‌ప్రైజెస్ (ముంబయి), ఎ19- విశాల్ ఎంటర్‌ప్రైజెస్ (ముంబయి), ఎ20- లావిష్ ఎంటర్‌ప్రైజెస్ (దిల్లీ), ఎ21- కేయరాజ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (కల్బాదేవి-మహారాష్ట్ర), ఎ22- అర్రొయో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (న్యూదిల్లీ), ఎ23- ఈజీలోడ్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ (దిల్లీ), ఎ24- బాలాజీ ట్రేడింగ్ (బెంగళూరు), ఎ25- అదాన్ డిస్టిలరీ ఎ26- లీలా డిస్టిలరీ (పాండిచ్చేరి), ఎ27- న్యూమోంట్ గోల్డ్ అండ్ జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్ (కల్బాదేవి-మహారాష్ట్ర), ఎ28- రుచిత జ్యువెలర్స్ (ముంబయి), ఎ29- మలిష్కా గోల్డ్ అండ్ జ్యువెలరీ (ముంబయి).


## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు
# సాయం చేయండి

**(మొదటిపేజి తరువాయి)** వినాయకుడి ప్రతిమను బహూకరించారు.

**ఆక్వా రంగాన్ని ఆదుకోండి...** అనంతరం ఇక్కడి వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యాలయం వాణిజ్య భవన్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. అమెరికా టారిఫ్ యుద్ధం ప్రకటించాక ఆక్వా రంగంలో నెలకొన్న అనిశ్చితిని వివరించారు. భారత్ నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26% సుంకాలు విధించడం ఏపీలో మత్స్య రంగానికి తీరని నష్టం చేకూర్చేలా ఉన్నందున కేంద్రం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక చర్యలను ప్రతిపాదించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిపైనా చర్చించారు. వీటికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వినియోగించి త్వరగా మౌలిక వసతుల కల్పనకు ఉపక్రమించాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఉప్పు భూములను రాష్ట్రానికి అప్పగించే అంశం వారి మధ్య చర్చకు వచ్చింది. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు.. చిత్రంలో ఎంపీ హరీష్ మాథుర్, తెదేపా నేతలు కంభంపాటి రామ్మోహన్‌రావు, కనకమేడల రవీంద్రకుమార్, ఎంపీ సానా సతీష్, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్

**భేటీలపై మంత్రుల సంతృప్తి..** చంద్రబాబుతో సమావేశం పట్ల కేంద్ర మంత్రులు సంతృప్తి వ్యక్తంచేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. 'ఈరోజు సీఎం చంద్రబాబుతో ముఖ్యమైన సమావేశం జరిగింది. జల్‌జీవన్, స్వచ్ఛభారత్ మిషన్లు, పీఎంకేఎస్‌వై-సీఏడీడబ్ల్యూఎం, నదుల అనుసంధానం పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించాం. ఏపీలో వాననీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్ చర్యల వేగవంతంపై మాట్లాడాం. సుస్థిర నీటి నిర్వహణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో ఏపీకి సాయం చేయడానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని సీఆర్ పాటిల్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. న్యాయసేవల లభ్యత, కేంద్ర సంక్షేమ పథకాల అమలు, సమకాలీన అంశాలపై చంద్రబాబుతో చర్చించినట్లు న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ పేర్కొన్నారు. చంద్రబాబుతో అభివృద్ధి కార్యక్రమాల అమలు, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ఉన్న అవకాశాలు, పెట్టుబడులు, ఏపీలో పారిశ్రామికాభివృద్ధిపై చర్చించినట్లు పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఇతర ఎంపీలు ఉన్నారు.

## ఏపీ నుంచి రాజ్యసభకు మంద కృష్ణమాదిగ?



**(మొదటిపేజి తరువాయి)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగలు కలిశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చినందున ఆయన్ను కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు కృష్ణమాదిగ ఆ తర్వాత విలేకర్లకు చెప్పారు. అనంతరం ఆయన దిల్లీలో ముఖ్యమంత్రి అధికార నివాసం జన్‌పథ్‌కు వచ్చి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు జరగబోయే రాజ్యసభ స్థానం ఎన్నికకు భాజపా నాయకత్వం తమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై, మంద కృష్ణమాదిగ పేర్లను ప్రతిపాదిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని అటు తెదేపా, ఇటు భాజపా నాయకులు ధ్రువీకరించలేదు.

## యూపీఎస్సీ విజేతలకు పవన్‌కల్యాణ్ అభినందనలు

**(మొదటిపేజి తరువాయి)** పిఠాపురం పట్టణానికి చెందిన చక్కా స్నేహిత్ 94వ ర్యాంకు సాధించడం ముదావహమని అన్నారు. విజేతలందరికీ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. 'సివిల్ సర్వీసెస్ డే' సందర్భంగా ప్రజలే దేవుళ్లు అనే సూత్రాన్ని పాటించాలన్న ప్రధాని మోదీ మాటలను గుర్తించుకోవాలని విజేతలకు పవన్ కల్యాణ్ సూచించారు. జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచి వేసిందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. 27 మంది పర్యాటకులు మృతిచెందడం, మరో 20 మంది గాయపడటం అత్యంత దారుణమని మంగళవారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి నిరంతరం కృషి చేస్తోంది. అయినప్పటికీ ఇలాంటి ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఉగ్రవాద ముప్పును నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా దేశ ప్రజలంతా మద్దతుగా నిలుస్తారు' అని పవన్ పేర్కొన్నారు.

# కర్ణాటక కుల గణనపై గందరగోళం..

**రాహుల్ గాంధీ వ్యూహం బెడిసికొట్టిందా?**

**కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కుల గణన రాజకీయంగా ఇబ్బందులను కలిగిస్తోంది. 'జిత్నీ ఆబాదీ ఉత్నా హక్' నినాదంతో రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన ఈ వ్యూహం, వొక్కలిగ, లింగాయత్ వంటి ప్రభావవంతమైన కులాల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ నివేదిక అమలు లేదా నిలిపివేత రెండూ కాంగ్రెస్‌కు రాజకీయ నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది. బీజేపీ ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటోంది.**



భారతీయ జనతా పార్టీ మత రాజకీయాలు చేస్తుందని పదే పదే ఆరోపించే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎన్నికల్లో ఆ పార్టీని ఎదుర్కోడానికి 'కులం' ఆయుధంగా మార్చుకున్నారు. ప్రత్యర్థిని గాయపరచాల్సిన ఈ ఆయుధం కాంగ్రెస్ పార్టీనే ఇరకాటంలో పడేస్తోంది. ఇందుకు కర్ణాటకలో జరుగుతున్న పరిణామాలే ప్రత్యక్ష ఉదాహరణ. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ 'జిత్నీ ఆబాదీ ఉత్నా హక్' (ఎంత జనాభా ఉంటే అంత వాటా) అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. కుల గణన ఆధారంగా రాజకీయ ప్రాతినిధ్యాన్ని అందించాలనే ప్రజాదరణ పొందిన వాగ్దానాన్ని ముందుకు తెచ్చారు. ఈ వ్యూహం తెలంగాణలో అటూ ఇటుగా అమలైనప్పటికీ, కర్ణాటకలో మాత్రం రాజకీయ గండంగా మారింది. కర్ణాటకలోని కుల గణన నివేదిక చుట్టూ జరుగుతున్న వివాదం కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది.

**రాజకీయ ఆయుధంగా మారిన సామాజిక సర్వే...** కర్ణాటకలో కుల గణన అంశం ఈనాటిది కాదు. 2013-18 మధ్య సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సామాజిక-ఆర్థిక సర్వే రూపంలో ప్రారంభమైంది. అయితే, ఈ అప్పుడు తయారైన నివేదిక రాజకీయ కారణాల వల్ల దాదాపు దశాబ్ద కాలం పాటు అటకెక్కింది. 2024లో రాహుల్ గాంధీ లేవనెత్తిన నినాదంతో ఈ నివేదిక మళ్లీ రాజకీయ చర్చల్లోకి వచ్చింది. అయితే ఇది సామాజిక సంక్షేమ సంస్కరణల కంటే ఎన్నికల సాధనంగా మారినట్లు కనిపిస్తోంది. ఈ నివేదికను అమలు చేయాలనే నిర్ణయంపై ఏప్రిల్ 17న కేబినెట్ చర్చించాల్సి ఉండగా, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా దానిని మే 2కి వాయిదా వేశారు. ఈ వాయిదా కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత అసంతృప్తిని, రాష్ట్రంలోని రాజకీయ సంక్లిష్టతలను సూచిస్తుంది.


**వొక్కలిగలు, లింగాయత్‌ల వ్యతిరేకత!...** కర్ణాటక రాజకీయాల్లో వొక్కలిగలు, లింగాయత్‌లు ప్రభావవంతమైన కుల సమూహాలు. వొక్కలిగ సంఘానికి చెందిన ఒక అధికారి, కుల గణన నివేదికను అమలు చేస్తే ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని బెదిరించడం తీవ్రతను తెలియజేస్తుంది. రాష్ట్రంలో వొక్కలిగలు, లింగాయత్‌లు గ్రామీణ కర్ణాటకలో సామాజికంగా, ఆర్థికంగా ఇతర కులాలపై ఆధిపత్యాన్ని కలిగి ఉన్నాయి. రాజకీయాలు సైతం ఈ రెండు సమూహాల చుట్టే తిరుగుతుంది. కుల గణన ద్వారా ఈ సమీకరణాలు మారితే, కాంగ్రెస్‌కు ఈ సముదాయాల మద్దతు కోల్పోయే ప్రమాదం ఉంది. అదే సమయంలో బీజేపీ దళితులు, గిరిజన సముదాయాలలో తమ పట్టును బలోపేతం చేసుకుంటోంది. ఈ పరిణామం కాంగ్రెస్ ఉనికికే ప్రమాదాన్ని తెచ్చిపెడుతోంది. సరికొత్త సంక్షోభాన్ని సృష్టిస్తోంది. సిద్ధరామయ్య నేతృత్వంలోని ప్రభుత్వం ఇప్పటికే భూ కేటాయింపుల కుంభకోణం, హనీట్రాప్ వివాదం వంటి సమస్యలతో సతమతమవుతోంది. ఇలాంటి సమయంలో కుల గణనపై నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా మరింత ప్రమాదకరంగా మారవచ్చని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**రాహుల్ గాంధీ వ్యూహం: లాభనష్టాలు...** రాహుల్ గాంధీ ఈ నినాదం ద్వారా కాంగ్రెస్ పార్టీని బీజేపీకి బలమైన ప్రత్యర్థిగా నిలపాలని భావించారు. 2014 నుంచి గాంధీ కుటుంబం ఓట్లను ఆకర్షించడంలో విఫలమవుతున్న నేపథ్యంలో కుల గణన, 'జనాభా నిష్పత్తికి తగ్గ వాటా' ఆలోచన ద్వారా రాజకీయ సమీకరణాలను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వ్యూహం తెలంగాణలో ముందుకు సాగినప్పటికీ.. కర్ణాటకలోని సంక్లిష్ట కుల రాజకీయాలు దీనిని అడ్డుకుంటున్నాయి. కాంగ్రెస్ ఈ నివేదికను అమలు చేస్తే, వొక్కలిగలు, లింగాయత్‌ల నుంచి తిరుగుబాటు ఎదుర్కొనే అవకాశం ఉంది. అమలు చేయకపోతే, రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో చేస్తున్న నినాదం బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ రెండింట్లో ఏది చేసినా కాంగ్రెస్‌కు రాజకీయంగా నష్టం కలిగించేవే.

**మండల్ 2.0 కలలు నీటిబుడగలేనా?...** రాహుల్ గాంధీ ఈ వ్యూహాన్ని మండల్ కమిషన్ రెండవ రూపంగా (మండల్ 2.0) భావిస్తున్నారు. 1990లలో మండల్ కమిషన్ ఓబీసీలకు రిజర్వేషన్లను తెచ్చిన విధంగా, కుల గణన ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించవచ్చని ఆయన ఆశిస్తున్నారు. అయితే కర్ణాటకలో ఈ ప్రయత్నం రాజకీయ లెక్కలను సంక్లిష్టం చేస్తోంది. రాష్ట్రంలోని ప్రభావవంతమైన కుల సమూహాలు ఈ మార్పును వ్యతిరేకిస్తుండటం, అంతర్గత పార్టీ అసంతృప్తి, బీజేపీ యొక్క వ్యూహాత్మక ప్రతిఘటనలు కాంగ్రెస్‌ను ఒక సందిగ్ధంలో నిలిపాయి. నిజానికి మండల్ కమిషన్ ద్వారా ఓబీసీలకు రిజర్వేషన్లను ప్రతిపాదించినప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా వ్యతిరేకించినట్టు ఆరోపణలున్నాయి. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఉన్నంత పట్టు ఓబీసీ వర్గాల్లో లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో మండల్ 2.0 ద్వారా ఓబీసీ సమూహాలకు దగ్గరవ్వాలన్న ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. రాహుల్ గాంధీ 'జిత్నీ ఆబాదీ ఉత్నా హక్' నినాదం ఆకర్షణీయమైన వాగ్దానంగా కనిపించినప్పటికీ కర్ణాటకలోని వాస్తవ రాజకీయ పరిస్థితులు దీనిని అమలు చేయడాన్ని సవాలుగా మార్చాయి. కాంగ్రెస్ ఈ సమస్యను ఎలా అధిగమిస్తుందనేది రాష్ట్రంలో దాని భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహాల విజయాన్ని కూడా నిర్దేశిస్తుంది.

## ఏఐ బాబాయ్ వచ్చేస్తున్నాడు.. మన కొలువులకు ఎసరేనా?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. త్వరలో మనిషిని రీప్లేస్ చేయబోతోంది. సంతోషం. కాని, మనమెవరం ఊహించని దారుణాలు కూడా చేయబోతోందే.. దానికేం చేయడం..?




సపోజ్.. ఒక మ్యూజిక్ డైరెక్టర్.. వంద మంది కళాకారులతో ఓ సౌండ్ క్రియేట్ చేస్తాడు. కనీసం 20, 30 ఇన్‌స్ట్రుమెంట్స్‌ను ఉపయోగించి మైండ్ బ్లోయింగ్ సంగీతాన్ని సృష్టిస్తాడు. దాన్ని క్రియేట్ చేయడానికి ఆయన పడిన కష్టం కొన్ని వారాలు లేదా నెలలు కావొచ్చు. కాని, అలాంటి మ్యూజిక్‌నే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్షణాల్లో క్రియేట్ చేస్తోంది. ఆ సౌండ్ విన్నాక.. వావ్, సూపర్ అంటూ మనమంతా క్లాప్స్ కొట్టి, హ్యాట్సాఫ్ చెబుతాం. ఎంతైనా ఏఐ ఏఐనే అని పొగుడుతాం. ఆ టైమ్‌లో.. ఒక్కసారి తల తిప్పి ఆ మ్యుజీషియన్ వైపు చూడండి. సంగీతం నేర్చుకోడానికి ఆయన పడిన కష్టం, తపన ఏమైపోవాలి. చిన్నప్పటి నుంచి సాధన చేసి, గురువుల దగ్గర విద్య నేర్చుకుని, తన ప్రతిభను ప్రదర్శించడానికి ఎన్నో కష్టాలు పడితే.. ఏఐ మాత్రం ఆ కష్టాన్నంతా బూడిదపాలు చేసినట్టు అనిపించడం లేదూ..! ఒక మ్యుజీషియన్ వారాల పాటు తానొక్కడే కష్టపడి ఓ వందమంది కళాకారులకు జీవితాన్ని ఇస్తున్నాడు. అదంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా భూస్థాపితం కావడం లేదా..! ఇక్కడ రెండు వర్షన్స్ ఉన్నాయి. ఎవరి వర్షన్ వారిదే. ఎవరో కష్టం బూడిదపాలు అవుతోందని టెక్నాలజీని వద్దంటామా అని కొందరు. టెక్నాలజీని స్వీకరిద్దాం.. బట్ ఎట్ వాట్ కాస్ట్ అని మరికొందరు.

సూర్య



## మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం
# శాంతి చర్చలు జరపాలి

### వీ.ఐ లెనిన్ జయంతి సందర్భంగా జరిగిన శాంతి ర్యాలీ
### ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ డిమాండ్

**జగ్గంపేట ఏప్రిల్ 22సూర్య న్యూస్:** మార్క్సిస్ట్ మహూ పాధ్యాయుడు, ప్రపంచంలో తొలి సోషలిస్ట్ విప్లవాన్ని విజయవంతం చేసిన వి ఐ లెనిన్ 155వ జయంతిని పురస్కరించుకుని, ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట, ఎం.పీ డీ.వో కార్యాలయం వద్ద ఏ.పీ .ఆర్. సి .ఎస్, ఏ.ఐ.ఎఫ్ .టి.యు, పి.డి.ఎస్.యు ( వి), తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వి ఐ లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా ట్రావెల్స్ బంగ్లా వద్దనుండి పోలీస్ స్టేషన్, బస్టాండ్ మీదగా పంచాయతీ కార్యాలయం వరకు తిరిగి ఎంపీడీవో కార్యాలయం వరకు వి ఐ లెనిన్ చిత్రపటం మరియు డిమాండ్లతో కూడిన ప్లకార్డులతో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి!, సామ్రాజ్యవాదం నశించాలి అడవులను రక్షించుకోవాలి?కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి అంటూ నినదించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో మధ్యభారత అడవుల్లో ఆదివాసులపై సాగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రపంచంలో సామ్రాజ్యం వాదాన్ని వ్యతిరేకించి కార్మిక వర్గ దృక్పథంతో పోరాడి సోషలిస్ట్ విప్లవాన్ని విజయవంతం చేసి, శ్రమజీవుల పాలిట భూలోక స్వర్గాన్ని సృష్టించారని కొనియాడారు. లెనిన్ జయంతి రోజే భారత విప్లవ పార్టీ సిపిఐ (ఎం.ఎల్ ) ఆవిర్భావించిందని గుర్తు చేశారు.సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధం అని వి.ఐ లెనిన్ విశ్లేషించారన్నారు. ప్రపంచంలో ,దేశంలో సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాలు కొనసాగుతున్నాయని, దేశంలో అడవి, అటవీ గర్భ ఖనిజాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే మధ్యభారత అడవుల్లో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై దాడులు చేస్తూ మారణ హెూమాన్ని సృష్టిస్తున్నారన్నారని విమర్శించారు. తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, ఆదివాసి ప్రాంతాల్లో పెసా మరియు 1/70 చట్టాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ మహూపాధ్యాయుడు వి ఐ లెనిన్ తొలి సోషలిస్ట్ విప్లవ విజయవంతనికి చేసిన కృషిని వివరించారు. ప్రపంచంలో జరుగుతున్న సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాలను ఖండించాలని, ప్రజలకు పిలుపునిచ్చారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మానవహణనాన్ని తక్షణమే ఆపాలన్నారు. దేశంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ, ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. అధిక ధరలు, నిరుద్యోగం, మతోన్మాదం వంటి అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయి అన్నారు. మహూపాధ్యాయుడు వి.ఐ .లెనిన్ స్ఫూర్తితో దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏఐఎఫ్ టి యు నాయకులు కే జోజి, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, కర్నాకుల రామలింగేశ్వరరావు, దేశెట్టి సురేష్, వెళ్లే సత్తిబాబు, డాన్ శ్రీను, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు జాను, సోమరాజు, కోడి భూషణం, పోచమ్మ, లాజరు, వీరన్న తదితరులు నాయకత్వం వహించారు.




## పుడమి తల్లినీ రక్షించు, జీవ జాతులను కాపాడు

### ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్

**పినపాక ఏప్రిల్ 22 సూర్య న్యూస్** కూనవరం పంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ప్రపంచ ధరిత్రి దినోత్సవం,55వ వార్షికోత్సావం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పునరుత్పాదక శక్తి తోనే వాతావరణ మార్పులు కట్టడి చేయగలం అని, భూగోళాన్ని అగ్ని గోళంగా మారకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో సామాజిక బాధ్యతతో మొక్కలను నాటడం అలవాటు చేసుకోవాలి అని పిలుపు నిచ్చారు. భూమిని ప్రేమించండి! స్థిరంగా జీవించండి అని అన్నారు. భవిష్యత్ తరాల కోసం విద్యార్థులు బాల్యం నుంచే విత్త నాలు సేకరించి,,మొక్కలను నాటాలి అని అన్నారు. ఎకో క్లబ్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు విత్తనాలు సేకరిస్తున్నా ర ని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత మొక్కలను నాటించారు. ధరిత్రి దినోత్సవం గురించి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు కే. సారయ్య, రుక్మిణి, సరిత, రఘు మోహన్ రావు, రేగ జయ లక్మి, అనిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## మధుమేహాన్ని అదుపులో ఉంచాలి

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 22సూర్య న్యూస్** మధుమేహం దీర్ఘకాలిక వ్యాధని దానిని అదుపులో ఉంచకపోతే శరీరం లోపల అవయవాలను దెబ్బతీస్తూ ప్రాణాపాయ స్థితికి నెట్టే అవకాశం ఉందని రమణ క్రిమికల్ లేబరేటరీ అధినేత ఎల్ .కృష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో రమణ క్లినికల్ లేబరేటరీ సౌజన్యంతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్త పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో ఉత్పత్తి అయిన ఇన్సులిన్ను రక్తం సరిగ్గా గ్రహించకపోవడం వలన రక్తంలో గ్లూకోజ్ సాయి అధికమై మధుమేహానికి కారణం అవుతుందని అన్నారు. రక్తంలో చక్కెర మోతాదును బట్టి వైద్యులు మందులను సూచిస్తారని అన్నారు. వాటిని వాడుతూ తగిన ఆహార నియమాలు పాటిస్తూ రోజు కి కనీసం 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, న్యాయవాది యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# జమానవత్వం చాటుకున్న గుడికెల్ రైతు దేవదాసు

### పక్షుల ఆహారం కోసం త్యాగం చేస్తున్న రైతు.... 5 సంవత్సరాల నుంచి పక్షుల కోసం ఆహారం...రైతు.. నీదెంత గొప్ప మనసు.. !
### పంట కన్నా పక్షులే మిన్న..పక్షులపై ప్రేమతో పంటను వదిలేసిన రైతు...గుడికలు దేవదాస్ రైతుపై పక్షి ప్రేమికుల ప్రశంసలు

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 22 సూర్య న్యూస్** అడగనిదే అమ్మ కుడా అన్నం పెట్టదంటారు. మనుషులైతే నోరు తెరిచి ఆకలని అడుగుతారు. మరి నోరులేని మూగ జీవాలు, పక్షుల పరిస్థితి ఏంటి..? వాటి ఆకలి బాధను తీర్చేదెవరు..? మనిషి హాయిగా బతకాలన్నా.. ప్రకృతి సమతౌల్యంగా ఉండాలన్నా పక్షులే కీలకం. అలాంటి పక్షులు ప్రస్తుతం నీరు, ఆహారం దొరక్క అల్లాడిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో తిండి దొరక్క మృత్యు వాతపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గ గుడికేల్ రైతు దేవదాస్ ఆ పక్షుల ఆకలి బాధను అర్థం చేసుకొని. ' గుడికేల్ రైతు' తనంతో ఆలోచించి పక్షుల కోసం తాను సాగు చేసిన పంటనే త్యాగం చేశాడు.వివరాల్లోకి వెళితే..ఎమ్మిగనూరు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గుడిగల్ దేవదాసు పక్షి ప్రేమికుడు. అంతరించిపోతున్న పక్షులను సంరక్షించాలన్న ఉద్దేశంతో ఈయన తన వంతు సహకారం అందిస్తున్నాడు. ఊరిలో అంత పత్తి, వరి పంటనే సాగు చేస్తుండడంతో పక్షులకు గింజలు దొరకడం కష్టం గా



మారడంతో, దేవదాసు తనకున్న 75 సెంట్లు పొలంలో పక్షుల కోసం ప్రత్యేకంగా సజ్జ పంటను సాగు చేస్తూ వాటి ఆకలి తీరుస్తున్నాడు.మనిషికి మనిషి సహాయ పడని ఈ రోజుల్లో మూగ జీవాల సంరక్షణకు పాటు పడుతున్న పక్షి ప్రేమికుడు దేవదాసు కి అందరూ హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. దాదాపుగా ఈ




పంట రావడానికి మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుంది అలాగే ప్రతి సంవత్సరం 35వేల నుండి 40000 వరకు ఖర్చు అవుతుందని తెలిపారు.

## నిల్వ మాంసం సీజ్ చేసిన జగపతి నగరం
# పంచాయితీ అధికారులు

**కిర్లంపూడి ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** నిల్వ ఉంచిన మాంసం విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయితీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబు అన్నారు. జగపతినగరంలో మొగ్గ సింహాచలం అనే లైసెన్స్ ఉన్న మాంసం దుకాణంలో రొట్టా ఏసుబాబు అనే విక్రయ దారుడు నిల్వ ఉంచిన మాంసాన్ని అమ్ముతున్నాడనే దాస్యం ప్రభాకర్ ఫిర్యాదుతో సర్పంచ్ గుడాల శ్రీ లత రాంబాబు,పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టారు.మార్కెట్లో మాంసానికి ఉన్న డిమాండ్ కారణంగా వ్యాపారులు గతంలో అమ్ముడుపోని మాంసాన్ని నిల్వ చేసి రెండు మూడు రోజుల తర్వాత కూడా ప్రజలకు విక్రయిస్తున్నారు.అయితే మాంసాన్ని తనిఖీ ముద్ర వేసే అధికారుల కళ్లుగప్పి అక్రమ వ్యాపారులు కల్తీ మాంసాన్ని విక్రయిస్తున్నారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ కొనుగోలుదారుడు ప్రభాకర్ ఫిర్యాదు మేరకు మాంసం దుకాణంలో తనిఖీలు చేపట్టగా నిల్వ ఉంచిన మేక మాంసాన్ని అమ్ముతున్నట్లు నిర్ధారణ కావడంతో సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు ఆదేశాలతో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ట్టికొని మాంసం దుకాణం లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.మాంసం నుండి భరించలేని దుర్వాసన వెదజల్లడంతో సుమారు 5 కేజీల మాంసాన్ని స్వాధీనం చేసుకుని పూడ్చి పెట్టినట్లు ఆయన తెలిపారు.కుళ్లిన మాంసాన్ని తింటే ఆరోగ్యం చెడిపోతుందని,నిశితంగా పరిశీలించి కుళ్లింది కాదని నిర్ధారించుకున్నాకే కొనుగోలు చేయాలని సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి టౌన్ ప్రెసిడెంట్ మద్దాల మణికంఠ స్వామి,వార్డు మెంబెర్లు కురుమళ్ళ చిన్ని,పంచాయితీ సిబ్బంది ఉన్నారు.





## విద్యుత్ స్తంభాలు వేయించండి సారూ..!

**సీతారామపురం ఏప్రిల్ 22 సూర్య న్యూస్** సీతారామపురం లోని రాజు గారి వీధి, పడమర వీధి లలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో కర్రల సహాయంతో విద్యుత్ తీగలను ఏర్పాటు చేసుకుని నివాసాలకు విద్యుత్తును సమకూర్చుకోవడం జరిగింది. ఇటీవల వేస్తున్న ఈదురు గాలులు, వర్షాల కారణంగా విద్యుత్ తీగల కోసం ఏర్పాటు చేసిన కర్రలు విరిగిపడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం పడినా గాలులు వీచినా కర్రలు విరిగి విద్యుత్ తీగలు నేలపై పడుతున్నాయి. ఆ సమయంలో విద్యుత్ తీగల ద్వారా నిప్పురవ్వలు పడుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. పంచాయతీ, విద్యుత్ సిబ్బంది సంయుక్తంగా ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇదిగో అదిగో అంటూ మాటలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ, విద్యుత్ సిబ్బంది చొరవ చూపి నూతన స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## ఈనెల 26న మండల సర్వసభ్య సమావేశం

**సీతారామపురం ఏప్రిల్ 22 సూర్య న్యూస్** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో భాస్కర్ పేర్కొన్నారు. ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి అధ్యక్షతన జరిగే ఈ మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమీక్ష సమావేశంలో విద్య, వైద్యం, తాగు,సాగు నీరు, ఉపాధి హామీ, రెవిన్యూ, విద్యుత్ తదితర అంశాలపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


### న్యాయం చేయకపోతే బాధితుల తరపున పోరాడుతాం
### పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు

**జగ్గంపేట/కిర్లంపూడి ఏప్రిల్ 22సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయలు పింఛన్ అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సందర్భంగా మంచానికే పరిమితమైన ఎక్కువ శాతం మంది కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. మంచానికే పరిమితమైన కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామస్తులు పీతల వీరవెంకట సత్య నారాయణ కూటమి ప్రభుత్వం గెలిచిన వెంటనే న్యాయం జరుగుతుంది అని గత పది నెలలుగా ఎదురుచూస్తున్నా పింఛన్ పెంపుదల జరగకపోవడంతో తీవ్ర ఆందోళనతో తన బాధను ప్రజా సమస్యల పరిష్కార పర్యటనలో భాగంగా మేము ఆ గ్రామం తిరుగుచుండగా మాకు తెలియజేశారని, కదలలేని పరిస్థితుల్లో ఉన్న పీతల సత్యనారాయణకు న్యాయం చేయాలని స్వయంగా నేనే ఈ పది నెలల కాలంలో నాలుగు సార్లు సంబంధిత అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేసామని సూర్యచంద్ర తెలిపారు. అధికారులు స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు ఇతనిని తీసుకుని వెళ్లి ఇతనికి న్యాయం చేసి పింఛన్ 15000 పెంచాలని అధికారులకు విజ్ఞప్తి చేశామని అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకపోతే బాధితునికి అండగా న్యాయం జరిగే వరకూ పోరాడుతామని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు.




## బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో
# బాలుర ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**నాయుడుపేట ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం సమయంలో చెట్లు ఆకులు విద్యార్థులు తినే ఆహారంలో పడుతున్నాయని, అదేవిధంగా నీళ్ల ట్యాంకు లేక ఇబ్బంది పడుతున్నామని, పిల్లలకు భోజన వసతి ఏర్పాటు చేసే వంటశాల నందు కుళాయిలు లేవు, విద్యార్థులు టాయిలెట్ రూమ్ నందు వసతులు సరిగా లేవని స్కూల్ ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజు గోపాల్ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో భోజనం చేయుటకు పరిశుభ్రంగా ఉండే విధంగా రేకుల షెడ్డు, వాటర్ ట్యాంక్, వంటసాలకు వాటర్ కలెక్షన్, విద్యా ర్థుల టాయిలెట్స్ మరమ్మత్తులు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రోటరీ ప్రెసిడెంట్ జయరాజ్ గోపాల్ మాట్లాడుతూ మా రోటరీ క్లబ్ తరపున ముందుగా విద్యకు, వైద్యానికి, ఒంటరి మహిళ ఆర్థిక అభివృద్ధికి, చేయూతనిస్తున్నామని ఈ స్కూలు నందు మా రోటరీ క్లబ్ సభ్యులు చాలామంది వరకు ఇదే స్కూల్లో చదువుకున్నారని తిరిగి ఇదే స్కూల్ కి అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములు కావటం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఈ స్కూలు అభివృద్ధికి ఎలాంటి సహాయం కావాలన్నా మా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెసల జయరాజు గోపాల్, సెక్రెటరీ రామ్మోహన్, చంద్రశేఖర్, మునగాల కృష్ణారావు, ఉదయ్ శంకర్, బట్టా సుబ్రమణ్యం, సుబ్రమణ్యం, హరిబాబు, శశిధర్, సంజయ్ కుమార్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 23 ఏప్రిల్, 2025

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక
# పారదర్శకంగా జరగాలి

**బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ**

**మణుగూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ



పెట్టారని అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుతుందని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన వివిధ బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధత పాటించాల్సిన నిబంధనలు అధికారులకు స్పష్టంగా వివరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సముచిత న్యాయం చేయడం లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గోడపత్రికలు కరపత్రాలు విడుదల

**రాయదుర్గం ఏప్రిల్ 22 సూర్య న్యూస్** యువత కి ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం మే 15న చలో



తిరుపతి ఏఐవైఎఫ్ ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభలను జయప్రదం చేయాలని రాయదుర్గం పట్టణంలో గోడపత్రికలు కరపత్రాలు విడుదల అనంతరం పట్టణంలో కరపత్రాలతో ప్రచారం చేయడం జరిగింది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అనంతపురం జిల్లా అధ్యక్షుల కావలి కోట్రేష్ తెలిపారు. ముఖ్యమంత్రి గారు వాలంటీర్ల ఉద్యోగాలు ఎక్కడ 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన మీరే మాట ఇచ్చి మాట తప్పుతారా అని ప్రశ్నించారు.ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సమయంలో ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని శాఖల ఖాళీలు పూర్తిగా భర్తీ చేస్తామని, అటుతర్వాత ఆరు నెలల్లో నిరుద్యోగ భృతి ఇస్తామంటూ తన మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను, హామీలను నేడు మరచి పోవడం బాధాకరమని అన్నారు. 29 రాష్ట్రాలలో ఎక్కడలేని నూతన జాతీయ విద్యా విధానాన్ని ఆంధ్రప్రదేశ్లో రద్దు చేయాలి దీనివల్ల పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు నేషనల్ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ 'బెంగా' చట్టాన్ని అమలు చేయాలి అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్గా ప్రకటించి.26 జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాది కల్పించాలని డిమాండ్ చేశారు. మే 15 నుంచి 18 వరకు తిరుపతిలో 17వ జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీతో పాటు వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సమితి సభ్యులు నాగయ్య శంకర్ ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షులు కుమార్ నాయకులు నరేంద్ర తేజ చరణ్ తదితరుల పాల్గొన్నారు పాల్గొన్నారు.

**ఇమ్మానుయేలు మినిస్ట్రీ ఆధర్వంలో పాస్టర్లకు నిత్యవసర సరుకులు**
# పంపిణీ మరియు వృద్ధులకు చీరల పంపిణీ

**రాయదుర్గం ఏప్రిల్ 22 సూర్య న్యూస్** దేవుని కృపలో పిల్లలపల్లి గ్రామంలో ఇమ్మానుయేలు ప్రార్థన మందిరంలో ఈరోజు ప్రత్యేక సేవకుల సదస్సు మరియు వచ్చిన పాస్టర్లకు





ఇమ్మానుయేలు మిని స్ట్రీ పౌండర్ వి,జైపాల్ ఆధ్వ ర్యంలో నిత్యవసర సరుకులు వృద్ధులకు చీరల పంపిణీ చేయడం అయినది ముఖ్య ప్రసంగికులుగా అనంతపురం దైవజనులు జాన్ విల్సన్ దేవుని గొప్పతనం గురించి వివరిస్తూ భూమి మీద మనుషులందరూ సన్మార్గంలో నడిచి జీవించాలని యేసు క్రీస్తు మానవాళి కొరకు మరణించి మరి తిరిగి లేచాడని దేవుడు తెలియజేసిన ఆత్మీయ సందేశాలతో నడుచుకోవాలని ఆ విధంగా సాగినట్లయితే పరలోక రాజ్యంలో భాగస్వామలవుతామని తెలిపినారు ఇమ్మానుయేల్ మినిస్ట్రీ ఫౌండర్ వి ,జైపాల్ మాట్లాడుతూ అవసరతలు ఉన్నవారికి పొరుగువారికి సహాయం చేసే గుణము దేవుని లో,నేర్చుకున్నామని ఇంతకుముందు ఎన్నో సేవకార్యక్రమాలు దేవుని దయలో చేసామని ఇప్పుడు కూడా కొంతమంది పాస్టర్లకు దేవుని కృపలో నిత్యవసర సరుకులు మరియు ఇబ్బందుల్లో ఉన్న కొంత మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం వలన మాకు ఎంతో సంతోషంగా ఉందని వివరించారు ముద్దలాపురం సంఘ కాపరి డేవిడ్ పాల్ మాట్లాడుతూ సత్క్రియలను ఇలాంటి సేవ కార్యక్రమంలో చేస్తున్నప్పుడు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని పరిశుద్ధ గ్రంథం నందు మేము పొందుకున్నామని వివరించారు ఈ రోజున ఈ కార్యక్రమం కు వచ్చిన వారందరూ ప్రపంచ శాంతి నిమిత్తమై దేవుడు అందరికీ ఆరోగ్యమును సుఖశాంతములను దయచేయవలెనని ప్రార్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో వచ్చిన పాస్టర్లు విశ్వాసులు ఎంతో సంతోషముతో దేవుని ఘనపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాలవాయి జాన్ పాల్ మరియు ప్రకాష్ అబ్రహాము తిమోతి జాన్సన్ సంసోను మహేష్ ఓబులేసు మరియు పౌండర్ కుమారుడు జాన్ పాల్ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ పుట్టినరోజు వేడుకలు



**కొవ్వూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన సందర్భంగా దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వై.సుజన శర్మ ఆధ్వర్యంలో చర్లగటి గోత్రం దగ్గుబాటి వెంకటేశ్వరరావు పురందేశ్వరి దంపతులు పేరుమీద అభిషేకం, అర్చన మరియు విశేషం పూజలు నిర్వహించినారు మరియు తీర్థప్రసాదాలు వితరణ ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొయ్యలమూడి సురేంద్రనాథ్ చటర్జీ, మొక్కపాటి శ్రీనివాసరావు,ఈడుపుగంటి శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: సీఐ వెంకటేశ్వరరావు

**జగ్గయ్యపేట ఏప్రిల్22 సూర్య న్యూస్** సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను అనేక మాధ్యమాల ద్వారా ప్రలోభాల గురిచేసి వారి నుండి డబ్బులు కాజేయడం జరుగుతుందని కనుక సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కమీషనర్ ఉత్వరుల మేరకు నందిగామ ఏసిపి ఆదేశాలతో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని 15 బ్యాంకుల అధికారులతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరాలు బ్యాంకుల ద్వారానే ఎక్కువగా




జరుగుతూ ఉండటం వలన ప్రజలను అప్రమత్తం చేస్తూ బ్యాంకులు ద్వారా జరిగే ఆర్థిక నేరాలను అరికట్టాలని బ్యాంక్ అధికారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనలు చేశారు. జిల్లా అధికారులు ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని అయినప్పటికీ సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతూనే ఉన్నాయని సైబర్ నేరాలను పూర్తిగా నియంత్రించాలి అంటే బ్యాంకుల సహకారం తప్పనిసరిగా ఉండాలని కోరారు. బ్యాంకుల్లో జరిగే లావాదేవీలకు బ్యాంక్ అధికారులు, వచ్చిన ప్రజల ప్రవర్తనను అవగాహన చేసుకుని వారి లావాదేవీల వివరాలను తెలుసుకొని అప్పుడు మాత్రమే నగదు బదిలీ చేసే విధంగా సూచన చేయాలని కోరారు. బ్యాంక్ అధికారులు బాధ్యతగా పనిచేస్తే తప్పకుండా సైబర్ నేరాలు కొంతవరకు అదుపు చేయగలుగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ తోబాటు ఎస్సైలు రాజు,సూర్యశ్రీనివాస్ పాల్గొన్నారు.

## మూడు రోజుల అంతర్జాతీయ కార్యాశాల
# అవగాహన కార్యక్రమం

**చింతలపూడి ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, చింతలపూడిలోని ఆంగ్ల శాఖ మరియు జవహర్ నలెడ్జ్ సెంటర్ (జే.కె.సి) సంయుక్తంగా, ఐ క్యూ ఏ సి



ఆధ్వర్యంలో "గ్లోకల్ తరం కోసం ఆంగ్ల భాష" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ కార్యాశాల ఏప్రిల్ 23 నుండి25, వరకునిర్వహించనున్నారు.ఈ కార్యాశాల హైబ్రిడ్ మోడ్లో జరుగుతుంది .(ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మాధ్యమాలలో) దీని ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రపంచస్థాయి భాషగా ఆంగ్ల భాషను నేర్పించడమే కాకుండా, స్థానిక సాంస్కృతిక విలువలతో కలిపి భాషను ఉపయోగించే విధానాన్ని అవగాహన చేయడం.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాసరావు నేతృత్వంలో జరుగుతోంది. డా. సయ్యద్ మిర్ హసీమ్, ఐక్యూ ఏ సి డైరెక్టర్ మరియు కార్యాశాల కన్వీనర్, ఈ కార్యాశాల గ్రామీణ విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల అవగాహన పెంచి, వారిని విద్యా, ఉపాధి రంగాలలో ముందుకు నడిపించేందుకు ఉపయోగపడు తుందన్నారు.బోడా శ్రీనివాసరావు, ఆంగ్ల శాఖ విభాగాధిపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, మరియు పి. కల్పన, జే.కె.సి మెంటార్ మరియు కార్యశాల కో కన్వీనర్ సంయుక్తంగా ఈ కార్యాశాలను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అమెరికా మరియు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రిసోర్స్ పర్సన్లు పాల్గొంటారని తెలిపారు.ఈ మూడు రోజుల కార్యక్రమంలో మాట్లాడే ఆంగ్ల భాష, డిజిటల్ కమ్యూనికేషన్, సృజనాత్మక రచన, ఉపాధికి అవసరమైన ఆంగ్ల నైపుణ్యత వంటి అంశాలపై ఆసక్తికరమైన సెషన్లు జరుగుతాయి. ఈ కార్యక్రమం విద్యార్థులకు, అధ్యాపకులకు, పరిశోధకులందరికీ ఉపయోగపడేలా ఏర్పాటు చేయబడింది.ఈ కార్యశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి...
# మంచి ఫలితాలు సాధించాలి

**:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఏప్రిల్22 సూర్య న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదివి మంచిఫలితాలు సాధించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు.జగ్గయ్యపేట మండలం,షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో అల్ట్రాటెక్ సిమెంట్



లిమిటెడ్ వారి సౌజన్యంతో 16.44 లక్షలతో మధ్యాహ్న భోజనశాలను ఏర్పాటు చేశారు.మంగళవారం ఈ భోజనశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య, అల్ట్రాటెక్ యూనిట్ హెడ్ శివరాజ వరద రాజన్ యూనిట్ హెచ్ ఆర్ హెడ్ మోహనరావుతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అనంతరం స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్లను పంపిణీ చేశారు,అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని తద్వారా మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావడం మీ చేతుల్లోనే ఉంది అన్నారు.అడిగిన వెంటనే అల్ట్రాటెక్ యాజమాన్యం వారు ఒప్పుకుని వారి యొక్క సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి 16.44 లక్షల వెచ్చించి ఈ భోజనశాల నిర్మించడం పిల్లలకు చాలా ఉపయోగకరమని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, రానున్న రోజుల్లో అల్ట్రాటెక్ యాజమాన్యం వారు వారి యొక్క సి ఎస్ ఆర్ నిధుల నుండి ప్రజలకు మరిన్ని ఉపయోగకరమైనటువంటి పనులలో పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ ప్రతినిధులు గిరిబాబు,జనార్ధన్ రావు, రాజేష్ స్కూల్ హెచ్ఎం వాణి,ఎస్ఎంసి చైర్మన్, గ్రామ తెదేపా నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, మెట్టెల రమణ, షేక్ నాగుల్ మీరా, కమలేష్,బడే మియా,బాషా,సుధాకర్, వాసుదేవర రెడ్డి, ముల్లంగి మధు, స్కూల్ చైర్మన్ అప్పారావు, నాగులు, అన్నెపాగ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
# అన్ని రంగాలలో రాణించాలి

**నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్22 సూర్య న్యూస్** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ విప్ ,నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.లింగాలపాడు గ్రామంలో 4 లక్షల 25 వేల రూపాయల అంచనాతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధిపరచిన క్రీడా మైదానాలను విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యాజమాన్యం మరియు కూటమి నేతలతో కలసి మంగళవారం సౌమ్య



ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, క్రీడలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తెలియపరిచారు. డాక్టర్ సర్వేపల్లి విద్యా కిట్లను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపలే పాఠశాలలకు అందుతాయని తెలిపారు.విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న 6,7,8,9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు హొలిస్టిక్ కార్డులను స్కూల్ యాజమాన్యంతో కలిసి పంపిణీ చేశారు. తరగతి వారీగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం పొందిన విద్యార్థి విద్యార్థులను సౌమ్య అభినందించారు.పాఠశాల ఇతర అవసరాలు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గ్రామస్తులకు తెలిపారు.

## విపత్తుల సమయం లో జాగరూకత అవసరం : ట్రైనర్ జోడాల

**తాళ్లపూడి ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** విపత్తులు వచ్చే సమయం లో ప్రజలు మరియు ఉద్యోగులు ఏ విధముగా ఉండాలి అనే అంశం పై ట్రైనర్ జోడాల వెంకట్ గజ్జరం



పంచాయితీ కార్యాలయం లో సర్పంచ్ గండి రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ మానవ తప్పిదం మరియు ప్రకృతి వైపరీత్యాల వలన జరిగే నష్టాలను ముందస్తుగా అంచనా వేసి ప్రభుత్వ అందించే సూచనలు, నిబంధనలను పాటించాలి అని కోరారు. వరదలు, సునామి, కోవిడ్ ఇలాంటి పరిస్థితులలో ప్రజలు కూడా జాగరూకత వహించాలి అని నివారణ చర్యలలో పాల్గొనే సిబ్బందికి పూర్తి స్థాయిలో సహాయం, సహకారం అందిస్తే ప్రాణ మరియు ఆస్తి నష్టం జరగకుండా చూడవచ్చు అని జోడాల అన్నారు సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ ప్రజల నుండి సహకారం అవసరం అని అన్నారు ఈ కార్యక్రమం లో సెక్రటరీ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మణి, సచివాలయ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు .

## పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాలలో మెగా జాబ్ మేళా

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 22సూర్య న్యూస్** కాకినాడ లోని పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాలలో మంగళవారం వికాస ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.తిరుపణ్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ






కె.పద్మశ్రీ అతిథిగా పాల్గొ న్నారు. స్కిల్ డవలెప్మెంట్ అధికారి కె. కొండలరావు,వికాస పి డి కె.లచ్చారావు, ఆస్కో ఎండీ ఎమ్. పురుషోత్తంఅలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు కె.భామిరెడ్డి,అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు నరస రాజు,వైస్ ప్రిన్సిపాల్ డా.కె.ఆంజనేయులు,బి.చక్రవర్తి-కన్వీనర్, కె.హరీష్-హరీష్ స్పోర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. వికాస పీడీ లచ్చారావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలు ద్వారా సుమారు 2329 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నిరుద్యోగులకు మంచి అవకాశమని అన్నారు.ఈ మేళాలో ఉద్యోగం పొందలేని వారిలో స్కిల్స్ పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుమారు మూడు వేల మంది నిరుద్యోగులు మౌఖిక పరీక్షలకు హాజరయ్యారు.

# తొగటవీర క్షత్రీయ సంఘం చేయుతతో గర్భవతులకు అన్నదానం పౌష్టిక ఆహారం

## అందిచడమే మా సంఘం లక్ష్యం లక్ష్యం

**సోమందేపల్లి ఏప్రిల్ 22 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి మంగళవారం గర్భిణిలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు డాక్టర్ ఓంకార్,ఇందులో భాగంగా వివిధ పరీక్షలకు మండల వ్యాప్తం నుండి గర్భిణీలు వచ్చి పలు వైద్య పరీక్షలు చేయించు కుంటున్నారు, ఈ సందర్భంగా గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు తొగటవీర క్షత్రీయులు, మంగళవారం తొగటవీర క్షత్రీయ సంఘం సభ్యులు అనురాధా వెంకటేష్ దంపతులు గర్భిణీలకు అన్నదానం చేసారు,ప్రభుత్వ వైద్యులు ఓంకార్,సిహెచ్ ఓ రవీంద్ర సమక్షంలో,తొగటవీర క్షత్రీయ సంఘం మండల అద్యక్షులు సి.సి హరిదాస్ ఆధ్వర్యంలో ఈ అన్నదానం చేసారు,ఈ సందర్భంగా అనురాధా వెంకటేష్ మాట్లాడుతు గర్భిణీలకు పౌష్టిక ఆహరం అందిచి,వారిని బలంగా తయారు చేసి,వారి ఆరోగ్యం కాపాడడమే తమ లక్ష్యమని,పౌష్టిక ఆహరం అందక ఇబ్బందులు పడుతున్న గర్భిణిలకు మంచి ఆహరం,పోషక ఆహార విలువలు ఉన్న పదార్థాలు అందిచడమే తొగటవీర క్షత్రీయుల సంకల్ప లక్ష్యమన్నారు,ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసులు, లింగాలపల్లి సూర్య నారాయణ, దేవాంగం ఆంజనే యులు, రంగన ఉపేంద్ర,దేవాంగం బండ శివప్ర సాద్,గట్ట మహేంద్ర, పూజారి మనోహర్,పూజారి జగదీష్, రంగన గోపాల్, అమర్నాథ్, ఎర్రజోడు జయరాములు, ఆకుల అనిల్ ,రంగన దామోదర్, పామిశెట్టి ఈశ్వర్,చింతా పురంధర్, పల్లా నర్సింహులు,తదితరులు పాల్గోన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### బారాషహీద్ దర్గా నెల్లూరు రూరల్ లో ఉండడం
# నా అదృష్టంగా భావిస్తున్నా

**ముఖ్యమంత్రి కి బారాషహీద్ దర్గాపై ప్రత్యేకమైన గౌరవం ఉంది**

**నెల్లూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో బారాషహీద్ దర్గాలో 85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బారాషహీద్ దర్గా





ముఖ ద్వారాలను మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించిన..ముస్లిం పెద్దల సలహాలు, సూచనలతోనే బారాషహీద్ దర్గాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం అని రూరల్ ఎమ్మెల్యే తెలిపారు. బారాషహీద్ దర్గా అభివృద్ధి కోసం గత 11 సంవత్సరాలుగా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాను అన్నారు. 85 లక్షల రూపాయల వ్యయంతో బారాషహీద్ దర్గా ముఖద్వారాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు. జులై నెలలో రొట్టెల పండుగ నాటికి ఒక ముఖ ద్వారం ప్రారంభించే విధంగా పనిచేస్తున్నాం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి బారాషహీద్ దర్గా పై ప్రత్యేకమైన గౌరవం ఉంది. మంత్రి నారాయణ మరియు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సహాయ సహకారాలతో రాబోయే రోజుల్లో బారాషహీద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తాను అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల...
# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి సంతాపం

**కావలి ఏప్రిల్ 22 సూర్య న్యూస్** క్యాథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సంతాపం



తెలియజేశారు. పోప్ ఫ్రాన్సిస్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, ప్రపంచ శాంతికి ఆయన అవిశ్రాంతంగా పోరాటం చేశారని కొనియాడారు. లక్షలాది మందికి స్ఫూర్తిని ఇచ్చిన ఆధ్యాత్మిక గురువు పోప్ ఫ్రాన్సిస్ గుండెపోటు తో మృతి చెందారని వార్త తనకు బాధ కలిగించిందని అన్నారు. కేవలం మతపరమైన నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆయన నిజమైన మానవతావాది అని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హృదయాల్లో కరుణ, వినయం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

## శాంతియుత ర్యాలీ నీ జయప్రదం చేయండి

**కావలి ఏప్రిల్ 22 సూర్య న్యూస్** వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బోగోలులో శాంతియుత ర్యాలీ నిర్వహించనున్నట్లు బోగోలు ముస్లిం జేఏసీ నేతలు షేక్ నూరుద్దీన్



జహీర్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బోగోలులో శాంతియుత ర్యాలీ ఏప్రిల్ 24వ తేదీ, గురువారం ఉదయం 9 గంటలకు బోగోలు సెంటర్ నుండి ఇబ్రహీంపేట జామియా మసీదు వరకు తలపెట్టిన శాంతియుత నిరసన ర్యాలీకి ప్రతి ముస్లిం సోదర, సోదరీమణులందరూ ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు,లౌకికవాదులు,వామపక్ష పార్టీలు,అందరు పాల్గొని ఈ శాంతియుత ర్యాలీని విజయవంతం చేయాలని బోగోలు ముస్లిం మైనారిటీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును, నిరసనగా ఈ నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకునేంతవరకు తమ నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కాబట్టి ప్రతి ముస్లిం సోదర సోదరిమణులు, యువకులు విద్యావంతులు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరి కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులు షేక్ సిరాజ్, మహబూబ్ బాషా,షేక్ గౌస్ బాషా, అహ్మద్ భాషా, జాఫర్, సయ్యద్ కలీమ్, హబ్బు, షేక్ జిలాని, సయ్యద్ సుభాని, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# భైకు లారీ ఢీ

**బైకు నడుపుతున్న తండ్రి, వెనుక కూర్చున్న కూతురు అక్కడికక్కడే మృతి**

**లారీ డ్రైవర్ను అదుపులో తీసుకున్న పోలీసులు**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** ఆలూరు మండలం పెద్దహొత్తూరు వద్ద బైక్ – లారీ ఢీకొని ఇద్దరూ అక్కడిక్కక్కడే మృతి చెందిన పట్టణ ఆలూరు మండలంలో





చోటుచేసుకుంది. స్థానికులు మేరకు ఆస్పరి మండలం ముత్తుకూరు గ్రామానికి చెందిన వడ్డే ఈరన్న తన కుమార్తె చిప్పగిరిలోని కేజీబీవీ పాఠశాలలో 9 వ తరగతి చదువు తోందని, పరీక్షలు ముగియడంతో ఆ విద్యార్థినిని తమ సొంత గ్రామానికి పిలుచుకొని వెళ్లాలన్న ఉద్దేశంతో తండ్రి వడ్డే ఈరన్న బైక్ బైక్ ఆమెను పిలుచుకొని వస్తుండగా, ఈ ప్రమాదం చోటు చేసుకుందని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో శ్రావణి ఏకంగా లారీ వెనుక టైరుకు పడటంతో అలాగే తండ్రి కూడా ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. అయితే ఇరువురు తండ్రి, కుమార్తె అక్కడికక్కడే మరణించటంతో వారి మృతదేహాన్ని చూసి స్థానికులు బోరున కంటతడి పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న చిప్పగిరి కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయిని మరియు తోటి విద్యార్థులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

**సింగరేణి సిఎండి బలరాం ప్రేరణతో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అభినందనీయం -ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు**

**మణుగూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ప్రజల్లో అవగాహన కల్పించడం దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సిఎస్పి రైల్వే సైడింగ్ ఆవరణలో ఇన్ చార్జ్ డీజీఎం వి మదన్ నాయక్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సివిల్ ఎజిఎం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించు




కుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సిఎండి బలరాం స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు. అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్యఅతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సివిల్ సూపరిండెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు , డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, సమన్వయకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉమామహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పురందేశ్వరి జన్మదిన వేడుకలు

**వేంపల్లి ఏప్రిల్ 22సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలను స్థానిక బీజేపీ నాయకులు జిల్లా



ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వేంపల్లి లోని రాజీవ్ నగర్ లో గల అమ్మ అనాధ ఆశ్రమం లో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నవితరణ తో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, మాట్లాడుతూ ఆంధ్రుల అన్న నందమూరి తారక రామారావు ముద్దుల బిడ్డ, తన రాజకీయ చాణక్యం తో ఎన్నో పదవులు అధిరోహించి రాజకీయాలకే వన్నె తెచ్చిన నాయకురాలు పురందేశ్వరి అని పార్టీ లో చేరినప్పటి నుంచి అంత్యోదయే లక్ష్యం గా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళున్నారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా పని చేసి గడిచిన ఎన్నికలో పార్టీ ని విజయతీరాలకు చేర్చిందని అలాగే ఈమె నేత్రుత్వంలో పార్టీ ని మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కంతూరి వెంకటేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, రవి శంకర్, ప్రసాద్,మహేష్ ,విష్ణు, వెంకటేష్ ,ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల సమస్యను...
# డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

**: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించిన**

**ఉమ్మడి కర్నూలు జిల్లా జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్**

**నంద్యాల/బనగానపల్లె ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** అటవీశాఖ లో పనిచేస్తున్న – ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ (%ఖీ.దీ.వా%) సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర





రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌలిక సదు పాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఇచ్చారు. నేడు బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగింది. రాష్ట్రంలోని అటవీశాఖ లో 15 – 20 సంవత్సరాలుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ (%ఖీ.దీ.వా%) లుగా పని చేస్తున్న తమకు ఎటువంటి ప్రమోషన్స్ దక్కలేదని వారు తమ సమస్యను వివరించడం జరిగింది.. తెలంగాణలో కల్పించిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో సైతం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ (%ఖీ.దీ.వా%)ల నుండి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ (%ఖీ.వా.వా%) ల ప్రమోషన్ కోటా ను 50% నుండి 85% కు పెంచేందుకు సహకరించాలని మంత్రిని కోరడం జరిగింది.. అలాగే పోలీస్ శాఖ మాదిరి అటవీశాఖలో సైతం 15 రోజులు అదనపు ఎర్నడ్ లీవ్స్ (%ఋఖీఅవఃస శ్రీఋజవం%) అమలు పరచాలని కోరడం జరిగింది.. తద్వారా అటవీ శాఖలో పని చేస్తున్న దాదాపు 2 వేల మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు న్యాయం జరుగుతుందని వారు ఆకాంక్షించారు.. అటవీశాఖ అధికారులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేయడం జరిగింది.

### కత్తి వ్యాయామ ఉపాధ్యాయునిగా
# నూరు శాతం న్యాయం చేశారు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** పురపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కత్తి వెంకటసుబ్బారెడ్డి తన ఉపాధ్యాయ వృత్తికి నూరు శాతం న్యాయం చేయడమే కాక విద్యార్థుల్ని తీర్చి దిద్దడంలో విజయం



సాధించారని వైఎస్ఆర్సిపి నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. కత్తి ఉద్యోగ విరమణ సందర్భంగా పురపాలక ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కత్తి వెంకటసుబ్బారెడ్డిని రెడ్య%శీ% ఘనంగా సన్మానించారు. కత్తితో తన అనుబంధం సుదీర్ఘకాలంగా కొనసాగిందని మంచి స్నేహశీల, నిగర్వి అని రెడ్యం మరోసారి కొనియాడారు.

### జింకల పార్కు ఏర్పాటుపై తెదేపా నేత నారాయణరెడ్డి విన్నపానికి
# స్పందించిన డిప్యూటీ సీఎం పవన్

**జింకల పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలు జారీ**


**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** ఆలూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి గతంలో ఆలూరు నియోజకవర్గం లో జింకల పార్కు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఓ వినతిని సమర్పించారు. అయితే నారాయణరెడ్డి ఇచ్చిన వినతిని దృష్టిలో పెట్టుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫారెస్ట్ అధికారులకు వెంటనే స్పందించి జింకల పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.



దీంతో ఆదోని ఫారెస్ట్ రేంజ్ అధికారి తేజస్వి స్థానిక ఫారెస్ట్ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వెంటనే స్పందించి అక్కడ సమస్యలను తెలుసుకొని జింకల పార్కు ఏర్పాటుకు వెంటనే చర్యలు చేప్పాలని సూచించారు. దీంతో స్థానిక ఫారెస్ట్ శిక్షణ అధికారులు శ్రీనివాసులు గోలకొండ బీట్ అధికారులు బాలకృష్ణ మధుమోహన్ విమల్ కుమార్ తదితరులు తెదేపా నాయకుడు నారాయణరెడ్డిని కలిసి చర్చించారు. జింకల పార్కు ఏర్పాటుకు తాము కూడా సలహా సూచనలను అందించాలని ఫారెస్ట్ అధికారులు తెదేపా నాయకుడు నారాయణరెడ్డిని కోరారు. ఆలూరు ప్రాంతంలో జింకల పార్కు అనువైన స్థలం లేకపోవడంతో మంత్రాలయం పరిధిలో తుంగభద్ర ప్రాంతంలో జింకల పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. అయితే ఆలూరు ప్రాంతంలో అధికంగా జింకలు ఉన్నాయని ఇక్కడ ప్రాంత ప్రజలు జింకల బెడద నుండి తమ పంటలను కాపాడుకోలేక ఎన్నో అవస్థలు పడుతున్నారని కాబట్టి తాము స్థానిక సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వివరిస్తూ స్థానికంగా జింకల పార్కు ఏర్పాటు చేస్తే, అటు జింకల పార్క్ ఏర్పాటుతో ఆలూరు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందటం పాటు స్థానిక రైతులకు కూడా ఎంతో మేలు చేసిన వారు అవుతారని తెదేపా సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి ఫారెస్ట్ అధికారులకు సూచించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**మహానంది ఏప్రిల్ 22 సూర్య న్యూస్** సిద్దిపేట జిల్లా మొద్రుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన బోజరాజు (38) మహానంది క్షేత్రం వెనుక ఉన్న వాటర్ ట్యాంక్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.ఎస్సై రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీ సిద్దిపేట జిల్లా మొద్రుదొడ్డి మండల సిటీ కేబుల్ ఆపరేటర్లు 14 మంది టూర్ కు బయలుదేరి కాణిపాకం అరుణాచలం తిరుపతి చివరన మంగళవారం



మహానంది క్షేత్రానికి దర్శనానికి వచ్చారు. బోజరాజు బాత్రూంకు వెళ్లి వస్తానని మిగిలిన వారితో చెప్పి గుడి వెనుక ఉన్న వాటర్ ట్యాంక్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు అని తెలిపారు. మృతి చెందిన వ్యక్తికి ఒక భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# మహంకాళి అమ్మవారి దేవస్థానం సన్నిధిలో ప్రజలకు నీటి సరఫరా సౌకర్యార్థం

**స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** పట్టణం 8 వ వార్డు ప్రకాష్ నగర్ దేవస్థానం సన్నిధిలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు,శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం,వార్డు ప్రజలకు నీటి సరఫరా సౌకర్యార్థం ఎల్లవేళలా తీరిందన్నారు.ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోత్ చక్రి నాయక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డికి విషయం తెలపగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి విషయం తెలిపి వెంటనే బోరు శాంక్షన్ చేపించి వేయించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేయడమైనది.ఈ కార్యక్రమంలో 17వ వార్డు మాజీ కౌన్సిలర్ లావూరి రవి నాయక్,ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోత్ చక్రి నాయక్,కాంగ్రెస్ పార్టీ సోషల్



మీడియా కన్వీనర్ పాతూరి శరత్, ప్రకాష్ నగర్ దేవస్థానం కమిటీ సభ్యులు రమావత్ కమలా నాయక్, రమావత్ మధు నాయక్, రామావత్ జగన్ నాయక్, ఆంగోతు భాస్కర్ నాయక్, రమావత్ అనిల్ నాయక్, పంతు నాయక్,రమావత్ శంకర్ నాయక్,కేతావత్ లాలు నాయక్,రమావత్ పద్దు నాయక్,ఆంగోతు బాలు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవస్థానానికి ప్రజల నీటి సౌకర్యార్థంతో బోర్ లో నుంచి నీరు అధికంగా రావడంతో ప్రకాష్ నగర్ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డికి,వార్డు ఇన్చార్జి చక్రి నాయక్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 23 ఏప్రిల్, 2025

# పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం

సీఈఓ రవికుమార్

**వృక్షాలు ప్రకృతికి పచ్చని దీపాలు ఎంపీడీవో గిడ్డయ్య**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందామని తిరుపతి జిల్లా సీఈఓ రవికుమార్ అన్నారు.మంగళవారం సీఈవో రవికుమార్ చిన్న గొట్టిగల్లు ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ జన జీవన స్రవంతితో చెట్లు నాటడం వల్ల పరిసరాలల్లో అహల్లాదకరమైన వాతావరణంతో పాటు, పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలి, వర్షాలకు ఆధారితమైన చెట్లు సారవంతమైన భూమికి పట్టుత్వాన్ని నిలుపుతాయాని పేర్కొన్నారు. ప్రకృతి వైఫల్యాల ప్రభావం మానవ జీవన మడుగులపై దుష్ప్రభావని చూపెడతుందన్నారు. చెట్లే జీవకోటి ప్రాణులకు మూలాధారమని,చెట్లు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. చెట్లు మానవుని నేస్తాలుగా పేర్కొంటూ వృక్షాలు ప్రకృతిలో పచ్చని దీపాలని, అలాంటి దీపాలను ఆరిపోనివ్వకుండా ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏవో సతీష్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్, మరియు సిబ్బంది శైలజ యోగి శ్రీరాములుతదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ లు ఇవ్వాలి**

**ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు**


**నంద్యాల టౌన్ ఏప్రిల్ 22 సూర్య న్యూస్** నంద్యాల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణ పిజి కాలేజీ ఆడిటోరియం నందు మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను వివరించారు.మంత్రి ఫరూక్ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. జర్నలిస్టులు పేదవారని, వారికి ఇంటి స్థలాలతో పాటు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు, జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు.అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని, నంద్యాలలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతోపాటు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు తగిన స్థలాన్ని కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్ లాల్ మాట్లాడుతూ నంద్యాల జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని మంత్రి ఫరూక్ ను కోరారు. స్థలం కేటాయిస్తే తన వంతుగా ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ఆయన ప్రకటించారు.అనంతరం మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, సీనియర్ పాత్రికేయులు జనార్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస గౌడ్, ఐజేయు నాయకులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, మద్దిలేటి, పాత్రికేయులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ లాల్, వాసు, నాగేంద్ర, సుబ్బయ్య లను రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సన్మానించారు.






## శ్రీమద్రామాయణం భారతీయ సంస్కృతిలో ముఖ్యమైన భాగం:డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

**నందికొట్కూరుఏప్రిల్ 22సూర్య న్యూస్ :** శ్రీమద్రామాయణం కేవలం ఒక ఇతిహాస గ్రంథం మాత్రమే కాదు, ఒక సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతిక గ్రంథం కూడా అని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేసినది, చేస్తూనే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను అలరించినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారుల ఆదేశించిన మంత్రి**

**నంద్యాల/బనగానపల్లె ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** వేసవి కారణంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తుతుందని కావున ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %ట% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో క్షేత్ర స్థాయి ప్రజల నుంచి వచ్చే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు మంత్రి సూచించారు. నేటి ఉదయం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. వేసవి కావడంతో ఎక్కువగా తాగునీటి సమస్యలు ఎక్కువగా వస్తున్న క్రమంలో వాటిని సత్వరమే పరిశీలించాలన్నారు.. బనగానపల్లె మండలంలోని దేవనగర్ లో తాగునీటి సమస్య మంత్రి దృష్టికి తీసుకురాగా.. తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. బనగానపల్లె మండలంలోని కాపులపల్లెలో మసీదుకు ప్రహరీ గోడ నిర్మించాలని మంత్రి దృష్టికి ముస్లిం మైనార్టీ సోదరులు తీసుకురాగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సంజామల మండలంలోని నొసం గ్రామంలో దేవాలయానికి దీపధూప నైవేద్యం దేవాలయాన్ని దీప, ధూప, నైవేద్యం పథకం కిందకు తీసుకురావాలని.. పురోహితులకు గౌరవ వేతనం అందించాలని గ్రామస్తులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.. పెన్షన్లు, సిమెంట్ రోడ్లు కావాలని ఆయా గ్రామాల ప్రజలు మంత్రి దృష్టికి తీసుకు రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.










## రాగోలపల్లిలో ధరిత్రీ దినోత్సవ వేడుకలు

**తాళ్లపూడి ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో మంగళవారం ధరిత్రీ దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలియజేసారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది అని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు ధరిత్రీ దినోత్సవం గురించి వివరించారు ఈ సందర్భంగా ఈ ధరిత్రీ దినోత్సవాన్ని ప్రతియేటా ఏప్రిల్ 22న జరుపుకొనే వార్షిక కార్యక్రమముగా మొదటిసారిగా 1970లో నిర్వహించబడిందని పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం1962లో అమెరికా సెనేటర్ నెల్సన్ కి వచ్చిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ దినోత్సవం 1969 మార్చిలో ఐక్యరాజ్య సమితి దీనిని ప్రారంభించింది తన చుట్టూ ఉన్న వాతావరణం కలుషితం అవ్వడం గమనించి అందరికీ ధరిత్రి యొక్క సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు నెల్సన్ నిర్ణయం తీసుకొని తన అలోచనను అధ్యక్షుడు కెనడీకి వివరించాడు మన వాతావరణంలో జరిగే మార్పులను వివరించి, మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో, మనం ఏమి చెయ్యాలో అందరికీ తెలియజెప్పడానికి ఒక రోజు ఉంటే బాగుంటుందని వార్తా పత్రిక ద్వారా అందరికీ వివరించాడు 1970 మార్చి 22న మొదటిసారి ధరిత్రీ దినోత్సవం జరిగింది ఆరోజు ఆ దేశంలోని ప్రజలందరూ ధరిత్రిని రక్షించడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు ఇలా అమెరికాలో ప్రారంభమైన ఈ దినోత్సవం అన్ని దేశాలకు వ్యాపించింది అని అన్నారు భారతదేశంలో ప్రజలందరూ ముఖ్యంగా విద్యార్థులు చిన్ననాటి నుండే ధరిత్రిని కాపాడుకోవడానికి అవగాహన పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, మ. భో.కార్మికురాలు వరలక్ష్మి, విదార్థులు ఉన్నారు.



## క్రైస్తవ సమాధులకు స్థలం ఇవ్వాలని జేసీకి వినతి

**కాకినాడ/తుని బ్యూరో 22 సూర్య న్యూస్** తుని పట్టణంలో క్రైస్తవులకు సమాధుల కోసం స్థలాన్ని కేటాయించాలని జేసీ రాహుల్ మీనాకు తుని పాస్టర్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు బోడపాటి కాంతం మంగళ వారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాంతం ఆ వినతి పత్రంలో పాస్టర్ అసోసియేషన్ వారికి మరణించిన తర్వాత సమాధి చేసేందుకు స్థలం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై గతంలో తాను తుని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చానని ఆయన ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. అందువల్ల క్రైస్తవ సమాజం కోసం తునిలో క్రైస్తవ సమాధుల నిమిత్తం స్థలం కేటాయించేలా తగు చర్యలు తీసుకోవాలని కాంతం జేసీను కోరారు.



## నేడు ఆలూరులో తెదేపా కార్యాలయంలో...

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ఏర్పాటు

**గ్రీవెన్స్ అనంతరం ఆరు మండలాల కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు బుధవారం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయ బోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్కు తమ సమస్యలతో తరలి రావాలని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా ఇప్పటికే ఎన్నో సమస్యలు వినతి పత్రాల రూపంలో వచ్చాయని, అందులో కొన్నిటిని ఇప్పటికే తాము పరిష్కార దిశగా అడుగులు వేశామని తెలియజేశారు. అయితే ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపట్టడంతో కార్యకర్తలలో మరింత ఉత్సాహం నెలకొన్నదని,ఆరు మండలాల్లో ఉన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించుకోవాలని తెలిపారు.



**గ్రీవెన్స్ అనంతరం కార్యకర్తల ప్రత్యేక సమావేశం ఏర్పాటు:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం నియోజకవర్గంలోని ఆరు మండలాల కార్యకర్తలు మరియు నాయకులు స్థానిక కార్యాలయానికి రావాలని సూచించారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడుతుందని ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన సూచించారు. ఆలూరు నియోజకవర్గం ఆరు మండలాల్లోని మండల కన్వీనర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు సర్పంచులు తెదేపా కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జీలు బూతు కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జీలు వార్డు మెంబర్లు వివిధ హెూదాలో ఉన్న మరియు అలాగే నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కె ఎస్ ఎస్ గ్రూపు తయారు చేయాలని సూచించారు.

## నీటి ట్యాంక్ పరిశుభ్రం చేయించిన సర్పంచ్ మౌలాలి

**హెళగుంద ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** మండల పరిధిలోని సులువాయి గ్రామంలో మంగళవారం సర్పంచ్ మౌలాలి స్థానికంగా ఉన్న నీటి ట్యాంకును పరిశుభ్రం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మౌలాలి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటిని ప్రజలకు ఫిల్టర్ చేసి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.మరియు వారానికి ఒక సారి ట్యాంక్ పరిశుభ్రం చేయించడం జరుగుతుందన్నారు.ప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.



# సంపూర్ణ అక్షరాస్యత దిశగా కోవూరు

**100 రోజుల పాటు సాగే వయోజన విద్యాకేంద్రాలతో 100 శాతం అక్షరాస్యత సాధిద్దాం**

**సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమంలో స్థానిక నాయకులు భాగస్వాములు కావలి**

**వయోజన విద్యా కేంద్రాల నిర్వహణకు విపిఆర్ ఫౌండేషన్ అండగా వుంటుంది**

**నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని చదువుకున్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలి:ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్** సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు గ్రామంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటి మొబిలైజర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ సహకారాల కారణంగానే సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులు గుర్తించి వారికి విద్యా బోధన చేయడంలో మొబిలైజర్ల పాత్ర కీలకమన్నారు. మొబిలైజర్ల సేవకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ప్రశంశా పత్రాలు అందచేస్తామన్నారు. అలాగే వయోజన విద్యా కేంద్రాలలో విద్యనభ్యసించిన ప్రతిభావంతులైన వారికి ఉపాధి పనులలో మస్టర్స్ వేయడం లాంటి శారీరిక శ్రమ లేని విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని చదువుకున్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యత అనేది అభివృద్ధికి సూచిక లాంటిదన్నారు. కోవూరు నియోజకవర్గంలో 15 సంవత్సరాలు పై బడ్డ వారిలో దాదాపు 22 వేల మంది నిరక్షరాస్యులు వున్నారన్న విషయం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. 100 రోజుల పాటు నిర్వహించే ఈ వయోజన విద్యా బోధన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా 200 మంది మొబిలైజర్లతో పాటు 2,500 విద్యా వాలింటీర్లు భాగస్వాములు అవుతున్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు చొరవ రీసుకొని నిరక్షరాస్యులైన వయోజనులకు విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు చదువుకోవాల్సిన అవసరం వుందన్నారు.చదువుకుంటే సామాజిక విషయాల పై అవగాహన పెరిగి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నట్టు ప్రతి మహిళ విద్యనభ్యసించేందుకు కొంచెం సమయం కేటాయించిలని కోరారు. సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా తలపెట్టిన వయోజన విద్యా విద్యా కేంద్రాల నిర్వహణకు సంబంధించి ఏ అవసరమొచ్చినా సహాయం చేసేందుకు విపిఆర్ ఫౌండేషన్ సిద్ధంగా వుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సబ్సిడీ పై రైతులకు పురుగు మందులు పిచికారి చేసే స్ప్రేయర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా డిప్యూటి డైరక్టర్ అహమద్ ఆజాద్, ఐ సి డి సి పీడీ సువర్ణ కుమారి, డ్వామా పిడి గంగాభవాని, జిల్లా విద్యా శాఖాధికారి బాలాజీ రావు, జెడ్ పై సి ఇ ఓ విద్యారమ తో పాటు స్థానిక అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.







## సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**రైల్వే కోడూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** లిబరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ వ్యాప్తంగా జరుగుతున్న జెండా ఆవిష్కరణలో భాగంగా




అన్నమయ్య జిల్లాలో కోడూరు టౌన్ లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య. మాట్లాడుతూ 1974 వ సంవత్సరం పశ్చిమబెంగాల్లోని నగ్జల్ బరి ప్రాంతంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకముగా పార్టీ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. అధికారంలో పార్టీని విభేదించి బడుగు,బలహీన వర్గాల కోసం, భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి భూమిని సాధించి పెట్టాలని అధికార పార్టీలో ఉన్న భూస్వాములను వ్యతిరేకించి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.పార్టీ ఏర్పాటు అయిన ఆనాటి నుండి నేటి వరకు అనేక ఇబ్బందాలను, నిర్బంధాలను అధిగమించి ఈనాడు జాతీయస్థాయిలో వామపక్ష పార్టీలలో అగ్రగానిగా ఉందని గుర్తు చేశారు. అందులో భాగంగానే బీహార్, చత్తీస్గఢ్, జార?ండ్, మహారాష్ట్ర, బీహార్, రాష్ట్రాలలో శాసనసభ్యులు సభ్యులను పార్లమెంటు సభ్యులు కలిగుందన్న విషయాన్ని గుర్తు చేశారు .బిజెపి ప్రభుత్వం భారతదేశ సంపదను ఆదానీ, అంబానీలకు అప్పజెప్పడం కోసము ఖగర్ ఆపరేషన్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసులు పైన నరమేధం సృష్టిస్తున్నదని దీన్ని సిపిఐ (ఎం ఎల్ ) లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారుల వక్ సవరణ బిల్లు ప్రవేశపెట్టి తద్వారా ఐక్యంగా ఉన్న భారత ప్రజల వద్ద అనైక్యత సృష్టించి భారతదేశాన్ని హిందువు దేశపుగా ప్రకటించకూడదు అన్ని విధాల కృషి చేస్తున్న దని తెలిపారు.ఇది సరైన పరిమాణం కాదని ఇదే కొనసాగితే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చి ఆ రకంగా బిజెపికి బుద్ధి చెప్పే పరిస్థితులు వస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు సుబ్బయ్య జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

**శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని కోరిన తోటి ఉపాధ్యాయులు**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది సహజమని పదవీ విరమణ అనంతరం తమ జీవితాన్ని సుఖసంతోషాలతో




కుటుంబ సభ్యులతో గడపాలని పదవి విరమణ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అప్సర్ పాష, మరియు మొలగవల్లి ప్రధాన ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ టి. శ్రీనివాసులు (నేమ్ కల్) ను తోటి ఉత్పాధ్యాయులు ఘనంగా సన్మానించి వారిని సత్కరించారు. అనంతరం ఎంఈఓ కోమలాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి తమ ఉద్యోగ విరమణ పొందిన అనంతరం కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని సుఖంగా గడపాలని అన్నారు అన్నారు. ఎందుకంటే ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఉద్యోగ వృత్తి సమయంలో కుటుంబ సభ్యులతో అంతగా కలిసిమెలసి ఉండరని ఉద్యోగ బాధ్యతపై తమవంతుగా బాధ్యతతో పని చేస్తూ కుటుంబానికి దూరంగా కూడా ఉంటారని అయితే పదవీ విరమణ తర్వాత అవన్నీ మరిచి కుటుంబంతో కలిసి ఉంటూ శేష జీవిత సమయంలో భగవంతుడిని ప్రార్థిస్తూ హాయిగా జీవించాలని పదవీ విరమణ పొందిన వారికి ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు తులతూగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ విద్యాధికారులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వలన నష్టపోయిన ఉద్యాన రైతులను ఆదుకోండి

**జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు: వి.వెంకటరాముడుయాదవ్**

**పెద్దవడుగూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** మండలంలోని ఈరేపల్లి గ్రామంలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న బొప్పాయి రైతు వీరుపాక్షి రెడ్డి పొలాన్ని సీపీఐ రైతుసంఘము



అద్వర్యములో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ,ఈరేపల్లి రైతు విరుపాక్షి రెడ్డి బోప్పాయి పంట దాదాపుగా 4ఎకరములలో ఏకరాకు లక్షరూపాయలు పెట్టుబడి,బోరు లో నీరురాకపోతే అప్పుచేసి బోరువేసి బోప్పాయి పంటను కాపాడుకోని పండ్లు కోత దశలో అకాల వర్షము,గాలి వలన పంటమెత్తము నాశనము అయింది. అందుకు ప్రభుత్వము నాకు పరిహారము ఇప్పించాలని రైతు సంఘము నాయకుల దృష్టి కి తీసుకు రావడము జరిగింది.తాడపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాప్తంగా, బొప్పాయి,అరటి, మామిడి, తో పాటు పండ్ల తోటలో నిన్న అకాల గాలి వర్షం వలననియోజకవర్గ వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో కీలకదశలో అరటి,మామిడి తదితర పంటలు కాయలు నేలకొరిగి తీవ్ర నష్టం కలిగించింది ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి నివేదికలు తయారుచేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు50 వేల రూపాయలు నష్టపరిహారమును పండ్లతోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని ఈ అకాలవర్షము,వడగండ్లవర్షము ఈ నష్టాన్ని ప్రత్యేక విపత్తుగా భావించి రైతులను ఆదుకోవాలని సీపీఐ రైతు సంఘం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం .ఈ కార్యక్రమంలో పెద్ద వడుగూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉషోదయ పాఠశాలలో గ్రాడ్యుయేషన్

**హిందూపురం ఏప్రిల్ 22 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని పైపు లైన్ రోడ్డు విద్యానగర్ లోగల ఉషోదయ (బాలాజీ )విద్యావిహార్ పాఠశాలలో మంగళవారం యుకేజి , 5 వ



తరగతి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు . విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ధ్రువపత్రాలు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చదువు విద్యార్థులకు చక్కని భూషణం, ప్రాథమిక స్థాయిలో విద్య చక్కగా నేర్చుకున్నప్పుడే పై స్థాయిలో ఉన్నత స్థాయి అధిరోహించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కారక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్ కె.శ్రీనివాస రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, ఏఓ అరుణకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తది తరులు పాల్గొన్నారు.

# హొలగుంద - ధనాపురం రోడ్డుకు మోక్షం ఎప్పుడో

**రోజు అవస్థలు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు**

**హొలగుంద - ధనాపురం రోడ్డు కోసం ఏర్పాటు చేసి ఉద్యమించిన కానరాని ఫలితం**

**రోడ్డు లేకపోవటంతో విద్యా వైద్యం ఉపాధి కోసం అవసరం పడుతున్న పలు గ్రామస్తులు**

**రహదారి నిర్మాణం కోసం నిరీక్షిస్తున్న ప్రజలు, ప్రయాణికులు**

**హొళగుంద ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** మండలంలోని హొలగుంద - ధణాపురం రహదారి మీదుగా ప్రయాణికులు ప్రయాణం చేయాలంటే ఎన్నో అవస్థలు పడుతూ తమ






గమ్యాన్ని చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.హొలగుండ - ధణాపురం రహదారి మీదుగా నాగనాధనహళ్ళి, హెబ్బటం, ఇంగళదహాళ్, వందవాకిలి, తోపాటు అనేక గ్రామాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. అయితే ఇక్కడి నుండి వివిధ గ్రామాలకు గ్రామీణ ప్రాంత మహదారి ద్వారా ప్రయాణికులు గ్రామంలో వారి వారి గమ్యస్థానాలను చేరుకుంటుంటారు. అయితే హొలగుండ - ధణాపురం రహదారి ఎన్నో ఏళ్లుగా గుంతల మయంగా మారి స్థానిక గ్రామాల ప్రజలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ రహదారి మాత్రం నరకప్రాయంగా మారింది. దీంతో ఈ రహదారి వెంబడి ప్రయాణం చేయాలంటే నరకానికి వెళ్లాల్సిందేనని పలువురు ప్రయాణికులు రహదారి తీరుపై ఆరోపిస్తున్నారు.హొలగుంద - ధణాపురం రహదారి నిర్మాణం కోసం ఎన్నోసార్లు ఎన్నో పత్రికల్లో ప్రచురించినా, అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి వెంబడి అంబులెన్సులు సైతం వెళ్లాలన్నా ఆలోచన చేసే పరిస్థితి నెలకొంది. గతంలో ఇదే రహదారి వెంబడి వైద్యం కోసం వెళ్లే ఎంతోమంది రోగులు ఎన్నో అవస్థలు పడుతూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేసిన పరిస్థితులు కూడా నెలకొన్నాయని అందుకే ఈ రహదారి వెంబడి ప్రయాణం చేయాలంటే వైద్య సిబ్బంది, సైతం నిరాకరిస్తున్నారని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. అలాగే హొలగుండ మండలం నుండి తరచూ విద్యా ఉపాధి కోసం ఆదోని పట్టణానికి వెళ్లే విద్యార్థులు కాంట్రాక్టు కార్మికులు సైతం రహదారి సరిగ్గా లేకపోవడంతో తాము సమయానికి ఆటో కళాశాలలకు కానీ లేదా ఉద్యోగం చేసే ప్రైవేటు కంపెనీలకు కానీ ఆలస్యంగా వెళుతూ యజమాని వద్ద తరచూ వాదులాడుకుంటున్నామని ఉపాధి కోసం వెళ్లే కార్మికులు అంటున్నారు.హొలగుంద - ధణాపురం రహదారి నిర్మాణం కోసం గతంలో హొళగుంద మండలంలో రోడ్డు నిర్మాణ సాధన సమితి పేరుతో జేఏసీ ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలను చేసిన ఫలితం మాత్రం శూన్యంగా మారిందని ఈ రహదారి దుస్థితి నుండి తమకు మోక్షం ఎప్పుడు కలుగుతోందోనని జేఏసీ నాయకులు సైతం ఎదురు చూడటం కోసమేరుపులా మారింది. అంతేకాకుండా వారు ఇప్పటికే ఈ రహదారి నిర్మాణం కోసం చేపట్టిన ఉద్యమాలను పోరాటాలను గతంలో ఉన్న వైకాపా ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వానికి విన్నవించారని ఇప్పటికైనా ఈ రహదారి నిర్మాణం చేపట్టి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకొని స్థానిక ప్రయాణికులకు రహదారి ని నిర్మించి, ప్రయాణికులు పడుతున్న అవస్థలకు చెక్ పెడతారో... లేదు వేచి చూడాలి మరి...!

## నెల్లూరు టౌన్ పరిధిలోని టిడ్కో హౌసెస్‌లో కార్డన్ సర్చ్ ఆపరేషన్

**జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల అడ్డుకట్టే మా లక్ష్యం : జిల్లా యస్.పి.జి.కృష్ణకాంత్**

**నెల్లూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్** సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి నెల్లూరు టౌన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో







మంగళవారం కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనల మేరకు, టౌన్ డిఎస్పి సింధు ప్రియ ఆద్వర్యంలో ముగ్గురు సీఐలు నలుగురు ఎస్సైలు , సిబ్బంది, స్పెషల్ పార్టీలతో సుమారు 90 మందితో కలిసి 100 ఇళ్ళు తనిఖీ చేశారు.సరైన పత్రాలు లేని 54 బైకులు, 4 ఆటోలు,2 కార్లు స్వాధీనం, వేలిముద్రల సేకరణ ద్వారా నలుగురు పాత నేరస్థులు గుర్తించారు.నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యం అని తెలిపారు.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు రూపొందించామన్నారు.జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు జారీ చేసే మన్నారు. అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తాం అని చెప్పారు.ఈ శోధన ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు,అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరుగుతుందన్నారు.భగత్ సింగ్ కాలనీలోని టిడ్కో హౌసెస్ ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించరు నెల్లూరు పోలీసులు.చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ శివకృష్ణారెడ్డి

**సీతారామపురం ఏప్రిల్ 22 సూర్య న్యూస్** మోటారు వాహన చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై జి. శివకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సీతారామపురం బస్టాండ్



సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్, మోటార్ వాహనాలను ఆయన తనిఖీ చేసి నిబంధనలు అతిక్రమించిన వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం ప్రకారం వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని మరియు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్సులను కలిగి ఉండాలన్నారు. హెవీ లోడుతో వెళ్తున్న వాహనాలకు జరిమానా తప్పదన్నారు. మద్యం తాగి వాహనాలను నడపొద్దన్నారు. ప్రతి ఒక్కరూ సరైన పత్రాలను చూసుకుని వాహనాలతో రోడ్డుపైకి రావాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వద్దన్నారు. సకాలంలో పెండింగ్ పన్నులు చెల్లించి వాహనాలతో సురక్షితంగా ప్రయాణం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## పండ్ల తోటల సాగుకై అవగాహన

**పండ్ల తోటల సాగు పై అవగాహన కల్పిస్తున్న ఉద్యాన శాఖ మండల ప్రత్యేక అధికారి నాగరాజు**

**రుద్రవరం ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** పండ్ల తోటల సాగులకై గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ మండల ప్రత్యేక అధికారి




నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి , ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ బాబు , మండల వ్యవసాయ అధికారి సుమతి ల ఆధ్వర్యంలో ఆయా శాఖలకు చెందిన అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల చివరిలోగా పంట తోటల పెంపకం రైతులను గుర్తించాలని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పండ్ల తోటల పెంపకం రైతుకు ఎంతో లాభసాటిగా ఉంటుందని దీనివల్ల రైతులు వారి జీవనాభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో గౌరీ బాయ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ముడుపులిస్తే ఏమైనా చేస్తాం

**చౌడేపల్లి ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో నిత్యం జనసంచారం జరుగుతున్న, కోట్లాది రూపాయలతో ప్రభుత్వ భవనాలు నిర్మించిన భవనాలకు కార్యాలయాల ముందర భాగమున ఓ పెద్ద దిష్టిబొమ్మల అక్రమ నిర్మాణం చేపడుతున్న విషయం అందరికీ తెలిసిందే గత రెండు నెలల క్రితం అక్రమ భవనాలు నిర్మించుటకు పునాదులు తీశారు. అయితే ఆనాడు రేవిన్యూ అధికారులు మరియు పంచాయతీ అధికారులు ఇది ప్రభుత్వ స్థలమని అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదని ఆంక్షలు విధించారు. అయితే రెండు నెలల గా మంతనాలు జరిపి అధిక మొత్తంలో చేతులు మారడంతో ఇప్పుడు అక్రమ నిర్మాణానికి




అధికారుల వత్తాసు పలికి అక్రమ భవన నిర్మాణానికి పరిమిషన్ మంజూరు చేశారా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.ప్రభుత్వ భవనాలు ఎదుటే గల ప్రభుత్వ భూమికి రక్షణ లేకుండా పోతున్నదని ఇటు రెవెన్యూ, ఆటు మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు నిత్యం అధికారులు ఇదే దారిన వచ్చి పోతున్నారని ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణం ఎవరి కంట పడలేదా ప్రభుత్వ భవనాలకు రక్షణ లేదు మరి బయట ప్రాంతాల్లో గల ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ ఉంది చుట్టూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి అక్రమ భవనిర్మాణాన్ని అడ్డుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.గ్రామ పంచాయతీ అప్రూవల్ లేకనే అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు నిమ్మకు నీరు తినట్లు వ్యవహరిస్తున్నారని ఇంకనైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి అక్రమనిర్మాణాన్ని చేపడుతున్న వారికి మరియు ప్రోత్సహించిన అధికారులపై సప్తపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయం పైన తాహాశిల్దార్ ను వివరణ అడుగగా ఆయన కమ్యూనిటీ సర్వయర్ ను కనుక్కోమన్నారు. ఐతే కమ్యూనిటీ సర్వేయర్ ను అడగగా ప్రస్తుతానికి పనులు నిలుపుదల చేశామని, వాళ్ళకు ఎంత వరకు ఐతే పత్రాలు ఉన్నాయో అంతవరకే నిర్మాణం చేసుకోమని చెప్తామని, రేపు ఉదయాన్నే సర్వే చేస్తామని ఆయన తెల్పారు.

సూర్య

బుధవారం 23 ఏప్రిల్, 2025

# ఉచిత పశు వైద్య శిబిరం

### సామాజిక అవగాహన ర్యాలీ

**మహానంది ఏప్రిల్ 22 సూర్య న్యూస్** మండల పరిధిలో ని తమ్మడపల్లె గ్రామంలో మహానంది వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఎన్. ఎస్ .ఎస్ .ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ కరుణాకర్ వి. ఏ .ఎస్ మరియు డాక్టర్ జె .సులోచన మాట్లాడుతూ వేసవి కాలంలో పశు వులకు వచ్చే సీజనల్ వ్యాధులు పశువులకు అలర్జీలు గురించి వివరించడంతోపాటు గ్రామస్తులు తీసుకొచ్చి న పశువులను వాటిని పర్యవేక్షిస్తూ చికిత్స చేసే విధానాన్ని తెలియజేశారు. విద్యార్థులకు పశు సంరక్షణపై విశ్రుత అవగాహన కలిగించారు. అలాగే సామాజిక అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు. సైబర్ నేరాల గురించి బాలికల హక్కులు లైంగిక వేధింపులు నివారణ రహదారి భద్రత హెల్మెట్ వినియోగం వంటి ముఖ్యాంశాలను విద్యార్థులకు మహానంది కానిస్టేబుల్ కిషోర్ కుమార్ వివరించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ సి. శ్రీనివాసరెడ్డి ,ఎన్.ఎస్.ఎస్ పీ.వో కాంతి రెడ్డి , మహేష్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి ,చంద్రశేఖర్ , మురళి, చలపతి హుస్సేన్ అమ్మ విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.







## సొసైటీ ఇసుక ర్యాంప్ లో ఆదివాసీలకు
# ఉపాధి కల్పించాలి

### ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు

**చర్ల ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** మండలంలోని ఇటీవల మంజూరైన సొసైటీ ఇసుక ర్యాంప్ ల్లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు డిమాండ్ చేశారు.ఇందులో బాగంగా మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.5వ షెడ్యూల్లో పీసా చట్టం ఉల్లంఘన అవుతుందని ఇందుకు బాధ్యులు అధికారులు పాలకులు అని విమర్శించారు.సొసైటిల పేరిట మంజూరైన ఇసుక ర్యాంపుల్లో అధికార పార్టీ నాయకులకు ఏం పని అని నిలదీశారు.దీనికి భద్రాచలం ఐటిడిఏ పీఓ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. పీసా చట్టాలను అతిక్రమించి ర్యాంపులు తెచ్చుకున్నదే కాకుండా వాటిని సిక్రెట్గా మొదలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయమై భద్రాచలం ఎమ్మెల్యే స్పందించాలన్నారు. లేని యెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేకు బుద్ది చెప్పాడానికి ఆదివాసీ సమాజం సిద్దంగా ఉందన్నారు. ఆదివాసీ ఎమ్మెల్యే అయ్యి ఉండి ఆదివాసీల పొట్టకొట్టే వారి పక్షాన మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. నిజంగా ఎమ్మెల్యేకు ఆదివాసీ ప్రజల ఉపాధికి అభివృద్ధి మీద ధ్యాస ఉంటే ఈనెల 21న భద్రాచలం కేంద్రంగా ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారని జరుగుతున్న ప్రచారానికి సమాధానం చెప్పాలన్నారు. ఆదివాసీ చట్టాల ఉల్లంఘన యథేచ్చగా జరుగుతుంటే ఆదివాసీ ఎమ్మెల్యే అయ్యి ఉండి ఏం చేస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా సొసైటీ ఇసుక ర్యాంప్ గుట్టు విప్పి, ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించకపోతే ఈనెల 23న చర్ల వచ్చే ఎమ్మెల్యే,జిల్లా అధికారులను అడ్డుకుంటా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని వృత్తిని మృతి

**మాచర్ల ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** ప్రభుత్వాసుపత్రిలో గుర్తుతెలియని 65 సంవత్సరాల వృద్ధుడు మృతి. ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 16/4/25వ తేదీన బుధవారం అనగా 108 అంబులెన్స్ ద్వారా వృద్ధుడిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని, అతనికి మెరుగైన వైద్య సేవల కొరకు అదే రోజు సాయంత్రం పోలీస్ ఎస్కార్ట్ ద్వారా నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని తెలిపారు. అక్కడి నుండి మళ్ళీ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 21/4/25వ తేదీన అనగా సోమవారం నాడు చేర్పించగా ఆ వృద్ధుడు సాయంత్రం మరణించినట్లు తెలిపారు. కావున ఆ వృద్ధుడిని గుర్తించేందుకు ఒక ప్రకటనలో తెలపడం జరిగిందని అన్నారు. ఎవరైనా గుర్తించినచో పోలీసులకు సమాచారం అందించవలసిందిగా కోరారు.



## మరువ కాలవను పరిశీలించిన
# మున్సిపల్ చైర్మన్ కమిషనర్

**హిందూపురం ఏప్రిల్ 22సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని శ్రీకంఠాపురం మరువ కాలవను మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం



శ్రీనివాసులు మరియు ఇరిగేషన్ డి.ఈ. యోగానంద కలిసి పరిశీలించారు. పాత ఇల్లు తొలగించిన మట్టిని, చికెన్ సెంటర్ల వ్యర్థ పదార్థాలు, గృహ నిరుపయోగమైన పదార్థాలు వంటివి చెరువులోకి వేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వర దలు సంభవించినప్పుడు, మరువ పెరిగినప్పుడు, శ్రీకంఠాపురం మరువ పారుతున్నప్పుడు ఆ నీళ్లు ఇండ్లలోకి ప్రవేశించకుండా మరువకాలవ ద్వారా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని మరువ కాలువ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. మరువ కాలువను ఆక్రమణకు గురిచేస్తే సహించేది లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గిరీష్, సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి డీ.ఈ.ఈ. వాణి, ఏ.ఈ.లు జనార్ధన్, ధీరజ్ మరియు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ వృత్తి చాలా పవిత్రమైనది

## సమాజ హితం కోరి పని చేయండి

**చౌడేపల్లి ఏప్రిల్ 22 సూర్యన్యూస్ :** ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభం మీడియా అని, సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళే మార్గదర్శకులుగా భాద్యత తో పని చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జెడ్పి సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ నాల్గవ మహా సభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, కె. మురళి మోహన్, ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ వెంకట రావ్,జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు జయరాజ్,జిల్లా అధ్యక్షులు బి.ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీంభాష, ఏపిబిజెఏ (ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా అధ్యక్షులు చాలా జయచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.నీరజాక్షులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి చాలా మహోన్నతమైన వృత్తి అని, చాలా మంది కార్గిల్ లాంటి క్లిష్ట పరిస్థితులలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలందిస్తున్నారన్నారు. సమాజాన్ని ముందుకు నడిపించడం లో మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. ఈ సంవత్సరం మెరిట్ సాధించిన జర్నలిస్ట్ ల పిల్లలకు తన వంతు సహాయంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వార్తలు ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా వార్తా ప్రసారాలు ఉంటే ప్రజలలో విశ్వసనీయత పేరుగుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వం తో కలసి పని చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్రికేయులకు గృహ నిర్మాణం, హెల్త్ కార్డులను సమకూరుస్తున్నారని, మరిన్ని సంక్షేమ




కార్యక్రమాలను పాత్రికేయులకు అందించడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడులు లేకుండా పూర్తి స్వేచ్చతో పని చేయాలని, ఖచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలని తెలిపారు. సామాన్య ప్రజలు సమాచారం కొరకు వార్తా పత్రికలు, న్యూస్ ఛానల్స్ ను ఆశ్రయిస్తుంటారని, పూర్తి సమాచారంతో వార్తా ప్రసారాలు చేయాలని కోరారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకువచ్చి పరిష్కారం చూపేలా వార్తలు ఉండాలని సూచించారు. పాత్రికేయ వృత్తి చాలా పవిత్రమైనదని, పారదర్శకంగా సమాజ హితం కోసం పని చేయాలని తెలిపారు. పత్రికారంగంలో సముచితమైన విమర్శలు అవసరమని, సమాజం లోని సమస్యలను అర్థవంతంగా తెరపైకి తీసుకురావలన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కోరారు.చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూలి సమాజంలో జరిగే విషయాలను వాస్తవంగా ప్రచురించడం ద్వారా పాత్రికేయుల విలువలు పెరుగుతాయని, నియోజకవర్గంలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్ట్ లకు గృహాల మంజూరు విషయాన్ని అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానన్నారు. భయం పక్షపాతం లేకుండా, కులం, పార్టీలకు అతీతంగా వార్తలను ప్రచురించే స్వేచ్ఛ పత్రికారంగానికి ఉండాలన్నారు. పాత్రికేయులకు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానన్నారు. పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూలి సమాజాన్ని మేల్కొల్పడంలో పత్రికా రంగం ముందుండాలని, సమాజం లోని వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని తెలిపారు. జర్నలిస్ట్ ల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భాద్యతతో వ్యవహరిస్తున్నారన్నారు. పాత్రికేయ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు రానున్న రెండు దశాబ్దాల కాలం వరకు పాత్రికేయులకు రక్షణ కవచంగా పని చేస్తుందన్నారు. పాత్రికేయులను సమాజం గొప్ప దృషితో చూస్తుందన్నారు. వ్యవస్థలు గాడితప్పే సమయంలో మీడియా వ్యవస్థ దారిలో పెట్టిన సందర్భాలు ఉన్నాయన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి వెనకడుగు వేయబోయనని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా వెలికితీయడంలో పత్రికా రంగం స్వేచ్ఛగా వ్యవహరించా లన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా చిత్తూరు శాసన సభ్యులు తన సొంత నిధులతో 400 మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సూరెన్స్ కు సంబంధించిన మొత్తం రూ.5,20,000 కు సంబంధించిన మెగా చెక్కు ను పాత్రికేయులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో అతిథులను సన్మానించి మెమెంటో లను అందజేశారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు
# జాబ్ మేళా వరం లాంటిది

### మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్

**హిందూపురం ఏప్రిల్ 22సూర్య న్యూస్** స్థానిక శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణం బాలాజీ కళాశాల నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ఒక వరం లాంటిదని ఈ మెగా జాబ్ మేళా ద్వారా ప్రైవేట్ రంగంలో లో వ్యక్తిత్వ నైపుణ్యం తో మంచి ఉద్యోగం లభిస్తుం దని తద్వారా జీవితంలో ఎదుగుదల సాధ్యమై తన సొంతంగా బ్రతకగలశక్తి ఇస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి వందలాదిగా యువతీ యువకులు తరలివచ్చారు దాదాపు 22 కంపెనీలను జాబ్ మేళా నందు భాగస్వామయ్యారు వివిధ కంపెనీని సంబంధించిన ప్రతినిధులు యువతీ యువకులను ఇంటర్వ్యూ నిర్వహించి ఇంటర్వ్యూలో పాస్ అయిన వారిని ఎంపిక చేసి వారికి నియామకాలం ఉత్తర్వులను అందించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా సిల్క్ డెవలప్మెంట్ అధికారి హరీష్ కుమార్, బాలాజీ, కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప, కౌన్సిలర్లు సతీష్ కుమార్ గిరీష్, తదితరులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.






# సమగ్ర విచారణ జరపాలి

### : టిడిపి నాయకుడు ఇమామ్ భాష

### నా చెక్కు పవర్ ఎందుకు రద్దు చేశారు

### ఐదుసార్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసిన న్యాయం జరగలేదు

### పంచాయతీ నిధులను మింగిన టిడిపి నాయకులు రఫీ,ముదివర్తి సర్పంచి నిర్మల

**విడవలూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** ముదివర్తి పంచాయతీ పై సమగ్ర విచారణ చేపట్టాలని ముదివర్తి సర్పంచి చెక్ పవర్ ఎందుకు రద్దు చేశారో చెప్పాలని టిడిపి నాయకుడు ఇమామ్ భాష ముదివర్తి సర్పంచి నిర్మలమ్మ డిమాండ్ చేశారు. వారు మంగళవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. టిడిపి నాయకుడు రఫీ పంచాయతీ సర్పంచి నిర్మలమ్మను ఆటబొమ్మగా చేసుకుని ఆమె అకౌంట్ కు రఫీ ఫోన్ నెంబర్ లింక్ పెట్టుకుని పంచాయతీ నిధులను మింగేసినట్లు సర్పంచి ఆరోపించారు. ముదివర్తి గ్రామ పంచాయితీలో మంచి పేరు ఉన్న నన్ను ఎన్నికల్లో నిలబెట్టి గెలిచిన తరువాత ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి తీసుకుని వెళ్లి నన్ను నమ్మించి ఎక్కడ సంతకాలు పెట్టమన్నా అక్కడ పెట్టినందుకు నాపై అభియోగం మోపారు. నేను పంచాయతీ నిధులు ఒక్క రూపాయి కూడా తాకుండా ప్రజా పనులకే ఖర్చు పెట్టినానని ఆమె తెలిపారు. ఆమె చెక్కు పవరు ఎందుకు రద్దు చేశారు తనకు తెలియదని దీని పై అధికారులను కలిసిన న్యాయం జరగలేదన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మను ఐదుసార్లు కలిసిన న్యాయం జరగలేదని ఆమె వాపోయారు. ఎమ్మెల్యే ప్రశాంత్ అమ్మ నీ చెక్కుపోవురు కలెక్టర్ రద్దు చేశాడని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే తమకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె చెప్పారు. ఇకనైనా అధికారులు ముదివర్తి పంచాయతీ పై సమగ్ర విచారణ చేపట్టి పంచాయతీ నిధులను ఎవరు మింగారో ఎవరు దుర్వినియోగం చేశారు తేల్చాలని ఆమె అధికారులను కోరారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు ఇమామ్ భాష మాట్లాడుతూ పంచాయతీ ఎం బుక్ లో నిధులు ఉన్నాయని వాటిని అధికారులు 8 నెలల నుండి ఒక్క రూపాయి ముదివర్తి పంచాయతీలో ఖర్చు చేయలేదని తెలిపారు. పంచాయితీలు 20 లక్షలు ఉన్నాయని ముదివర్తి పంచాయతీలో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని ఆయన కాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి పంచాయతీ పై సమగ్ర విచారణ చేపట్టి పంచాయతీ సర్పంచి నిర్మల కు చెక్ పవర్ కొనసాగించాలని ఆయన కోరారు. ముదివర్తి పంచాయతీపై ఎమ్మెల్యే ప్రశాంత్ అమ్మ దృష్టి పెట్టి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు నెంబర్లు పంచాయతీ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులను స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేర్పించడం సంతోషదాయకం

## ఎంఈఓ పరిటాల వెంకటరమణ

**చర్ల ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** గురుదేవ్ స్కూల్లో పిల్లల మానసిక, శారీరక వికాసానికి దోహదవడే స్కౌట్స్ అండ్ గైడ్స్ లో విద్యార్థులను భాగస్వాములను చేయడం సంతోషదాయకమని తెలుపుతూ ప్రధానో పాధ్యాయులు హెచ్.జీవీ. ప్రసాద్ ని అభినందించారు. మంగళవారం గురుదేవ్ విద్యాలయంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గురుదేవ్ విద్యాలయంలో ఇంతమంది విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో పాల్గొనడం సంతోషదాయకమని ప్రశంసించారు. చిన్న నాటి నుంచే విద్యార్థులను క్రమ శిక్షణ అలవాటు చేయడం వల్ల వారు పెద్దయ్యాక సమాజానికి చేదోడు వాదోడుగా నిలుస్తా రని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమానికి డిస్ట్రిక్ట్ స్కౌట్ కమి షనర్ యు. ఆనంద్ కుమార్, స్కౌట్స్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ ఎం. భరతమాత, స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ పి. వెంకట రమణ, ఆర్గనైజింగ్ కమిషనర్ జి. చలపతిలు హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమానికి అతిథులుగా చర్ల సిఐ ఎ. రాజు వర్మ, ఎస్ఐ ఆర్ నర్సిరెడ్డి, ఎస్ఐ పి. కేశవరావు లాంటి పెద్దలు వీరందరికీ కలర్ పార్టీ సాదర స్వాగతం పలికారు. సీఐ రాజువర్మ, ఎంఈఓ వెంకట రమణలు కలిసి స్కౌట్స్ పతాకావిష్కరణ చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వతాక, ప్రార్థనా గీతాలు ఆలపించారు. కబ్స్ బుల్ బుల్స్ అండ్ స్కౌట్స్ బర్డ్స్ చే వందన స్వీకారం ఇచ్చారు. తర్వాత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిష్కర్తలైన బెడెన్ పావెల్, లేడీ బెడెన్ పావెల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ టీం వారు విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్స్ ఎంవీఎన్. సుబ్రమణ్యం, జి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రైతులకు మట్టి నమూనా పై అవగాహన

**కొడవలూరు ఏప్రిల్ 22 సూర్య న్యూస్** మండలం లోని రామన్నపాలెం ఆలూరుపాడు పంచాయతీలోని రైతు సేవ కేంద్రాల్లో రైతులకు మంగళవారం నాడు మట్టి నమూనాపై అవగాహన కార్యక్రమం మంగళవారం నాడు ఏవో సిహెచ్ఎస్ లక్ష్మి నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 1120 మట్టి నమూనా స్వీకరించాల అనే లక్ష్యం తో సచివాలయ అగ్రికల్చర్ సిబ్బంది పనిచేయాలన్నారు. ఒక్కో సచివాలయానికి 80 మట్టి నమూనాలను లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. మట్టి నమూనా వల్ల రైతులు తమ పొలంలోని పోషక విలువలను తెలుసుకోవచ్చని ఆమె తెలిపారు. దీని ద్వారా పంట ఖర్చును తగ్గించుకోవచ్చని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వెంకట్రావు నిహారిక పృద్వి పాల్గొన్నారు.






### ఈనెల 23 నుండిజ్యోతుల నెహ్రూ ఫౌండేషన్

## మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ప్రారంభం

**జగ్గంపేట ఏప్రిల్ 21: సూర్య న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం చేశారు. దీనికి అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని ఈ నోటిఫికేషన్ అనుసరించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న డీఎస్సీ ఉచిత క్లాసులు ఏప్రిల్ 23వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి గోకవరం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఉన్న కాపు కళ్యాణ మండపంలో తిరిగి కోచింగ్ క్లాసులు ప్రారంభిస్తున్నామని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన టేట్ కోచింగ్ లో క్వాలిఫై అయిన వారు నియోజవర్గంలో టెట్ కోచింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. టెట్ కోచింగ్ క్లాస్ లో అభ్యర్థులందరూ కష్టపడి క్వాలిఫై అయ్యారో అదేవిధంగా మరింత పట్టుదలతో కోచింగ్ తీసుకుని16,437 ఉపాధ్యాయ ఉద్యోగాలలో అధిక శాతం మన నియోజకవర్గ నుండి ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.



### ఏఎంజి పాఠశాలలో ఘనంగా నిర్వహించిన


## వార్షికోత్సవ వేడుక

**చిలకలూరిపేట ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక ఏ ఎం జి పాఠశాలలో 22వ తేదీన వార్షికోత్సవ వేడుకలు ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఏఎంజీ ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ రబ్బి పుత్రిన్ పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా యూకేజీ పూర్తి చేసుకుని ఒకటవ తరగతి ప్రైమరీ స్కూల్ కి రాబోతున్న విద్యార్థులకు అలాగే ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి హైస్కూల్లో ప్రవేశించబోతున్న విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించి, ఈ విద్యా సంవత్సరం చదువులలో అత్యుత్తమ ప్రతిభను కనపరచినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమొంటోస్ మరియు మెడల్స్ బహూకరించటం జరిగింది. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలలో జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులను మరియు తల్లిదండ్రులను సత్కరించడం జరిగింది. అలాగే ఐఐటీ ఫౌండేషన్ లో మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు మెమొంటోస్ ఇవ్వడం జరిగింది. పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్లో మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు కూడా మెడల్స్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ వార్షికోత్సవంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు చక్కగా పాల్గొని కార్యక్రమాలన్నీ తిలకించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కృపాదానం కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ నుంచి పీటర్, డిఐటిసి ప్రిన్సిపాల్ మణిదీపక్ , ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




## ఘనంగా దగ్గుపాటి పురందరేశ్వరి జన్మదిన వేడుకలు

**యాడికి ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కటింగ్ చేసి పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగేంద్ర రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సంజీవరాయుడు చేనేత జిల్లా కన్వీనర్ పరిసె నారాయణస్వామి ఓ బి సి ఐటీ సెల్ కన్వీనర్ మంజునాథ గౌడ్ ,ఓబిసి జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు కృష్ణమోహన్,ఓబిసి యాడికి మండల ప్రధాన కార్యదర్శి కృపాకర్ ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.



# అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కోవాలి

### ప్రాథమిక హక్కులకు తూట్లు పొడుస్తున్నారు...యువత అంబేద్కర్ వాదాన్ని కాపాడాలి

### రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకం కావాలి...జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు... పిల్లి సుధాకర్

**చర్ల ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కొంటూ, భారత రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకమై అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. చర్ల మండల పరిధిలోగల లింగాపురం గ్రామంలో భద్రాచలం నియోజకవర్గానికి చెందిన జాతీయ మాల మహానాడు నాయకుడు కొంగూరు సత్యనారాయణ ఇంట్లో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన రాష్ట్ర,జిల్లా నాయకులతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తండ్రిగారైన మాల మహానాడు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఎడెల్లి చంద్రం స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం చర్ల మండల కేంద్రంలో జరిగిన జాతీయ మాల మహానాడు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మనువాదం కోసం అంబేద్కర్ వాదాన్ని విచ్ఛిన్నం చేయడానికి మనువాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దీనిని జాతీయ మాల మహానాడు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో ప్రాథమిక హక్కులకు తూట్లు పొడిచి అస్థిరతకు బాటలు వేస్తున్నారని,రాజ్యాంగం లోనే మన హక్కుల పేజీని ఒక్కొక్కటిగా చింపేస్తున్నారని ఆరోపించారు. యువత అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగానే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ వాదులు రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి,జిల్లా ఇన్ ఛార్జ్ అసాద భాస్కర్, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయ, చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు,ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, కొత్తగూడెం నియోజకవర్గ సీనియర్ నాయకులు గుడివాడ రాము, దాసరి అశోక్, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కెంెదం రాము,భద్రాచలం నియోజకవర్గ సీనియర్ నాయకులు కారంపూడి సాల్మన్, తోటమల్ల విజయరావు, కొంగూరు సత్యనారాయణ, తోటమల్ల వరప్రసాద్, బూర్గంపాడు నియోజకవర్గ నాయకులు పల్లంటి హరీష్, కూరపాటి దాస్, బొజ్జ వెంకటేశ్వర్లు, సెనగ సాంబశివరావు,బర్ల చింటు,బోళ్ల నాగేశ్వరరావు, బిల్లా రవి, గుడిపిటి సంతోష్, జిల్లా యువజన సంఘం నాయకులు మెల్లం పురుషోత్తం,ఉండేటి సృజన్,మహబూబాద్ జిల్లా నాయకులు వెంకటాద్రి, చిన్న హరి,చర్ల మండల నాయకులు కొంగూరు ప్రదీప్, తడికల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అల్లారి ముద్దుగా పెంచుకున్నటువంటి లక్ష్మి

### రెండు కవల కవలదూడలకు జన్మనిచ్చినఆవు

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 22సూర్య న్యూస్:** తంటికొండ దేవస్థాన మాజీ చైర్మన్ జగ్గంపేట నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు అయినటువంటి బద్దిరెడ్డి అచ్చన్న దొర ఇంటిలో అరుదైన సంఘటన చోటు చేసుకున్నది. తన ఇంటిలో అల్లారి ముద్దుగా పెంచుకు న్నటువంటి లక్ష్మి అనే ఆవు రెండు కవల దూడలకు జన్మనివ్వడంతో అచ్చన్న దొర ఇంటిదగ్గర ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొన్నది. కవల దూడలను చూసేందుకు బంధువులు, మిత్రులు,గ్రామ ప్రజలు తరలివస్తున్నారు. ఇదే సంఘటనపై అచ్చన్నదొర మాట్లాడుతూ మనుషుల్లోనూ, కుక్కలు ,పిల్లలు, గొర్రెలలో ,మేకల్లోను, కొన్ని రకాల జంతువులలోనూ కవల పిల్లల జననం సర్వసాధారణమని కానీ ఆవులకు మాత్రం ఎక్కడో నూటికో కూటికో ఇలాంటి ప్రసవం జరుగుతుందని అన్నారు. ఇలాంటి అరుదైన సంఘటన మా ఇంటిలో జరగడం తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహమేనన్నారు. ఇంటిలో భార్య పిల్లలు అవును అల్లరి ముద్దుగా చూసుకుంటారని ఈ సంఘటనపై వారి ఆనందానికి అవధులు లేవన్నారు.



## పెళ్లి కి హాజరైన వై ఎస్ ఆర్ సి పి ఇంచార్జి

**హిందూపురం ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం లోని 34వ వార్డు పార్టీ నాయకులు పి ఖాజా కుమారుడు హిందూపూర్ పట్టణ వై ఎస్ ఆర్ సి పి సోషల్ మీడియా కో కన్వీనర్ హాఫీజ్ భాషా పెళ్లి లో పాల్గొని పెళ్లికొడుకు మరియు పెళ్లికూతురుని ఆశీర్వదించిన హిందూపూర్ నియోజకవర్గం వై ఎస్ ఆర్ సి పి సమన్వయకర్త దీపిక ఈ కార్యక్రమములో పాల్గొన వై ఎస్ ఆర్ సి పి కురువ విభాగము వర్కింగ్ ప్రెసిడెంట్ శివ సత్యసాయి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేశ్‌గౌడ్ హిందూపురం మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అసిఫుల్లా 38వ వార్డు కౌన్సిలర్ చంద్రారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శివ శంకర్ రెడ్డి వార్డ్ ఇన్‌ఛార్జ్‌లు నౌషాద్, దాదు,సహీరా భాను, నాయకులు అయతుల్లా (లడ్డు), షేక్ బాబాజాన్, శ్రీరాములు గౌడ్, రహ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి కోసం కొత్త పైపులైను ఏర్పాటు

**హొళగుంద ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సినిమా కాలనీ వెంబడి ఉన్న ఆరవ వార్డు ఏడవ వార్డు నందు కాలనీవాసుల అభ్యర్థన నిమిత్తం కొత్తగా పైప్ లైన్ నిర్మాణంను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలువది రంగమ్మ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ వార్డు మెంబర్లు కలిసి చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి పాతగా ఉన్న పైప్లైన్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో కాలనీవాసులు అంతా కలిసి పంచాయితీ కి మొర పెట్టుకోవడంతో, వారి అభ్యర్థన నిమిత్తం కొత్తగా తాగునీటి పైపుల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి కాలనీవాసులు రవి , సలాం, శంకర్,గని సాబ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తులు ఆహ్వానం

### ఎంపీడీవో గిడ్డయ్య

**చిన్నగొట్టిగల్లు మే 22 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎస్సీ రుణాల కొరకు దరఖాస్తు సమయం కొరకు ఎదురుచూస్తున్న ఎస్సీ కార్పొరేషన్ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ సంబం ధించిన సబ్సిడీ రుణాలు పొందుటకు పి ఓ బి ఎం ఎస్ సైట్ ఆన్లైన్లో దరఖాస్తు నమోదు చేసుకోవాలని చిన్న గొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులానికి చెందినవారు వయసు 21సంవత్సరం నుండి-50 సంవత్సరాలు మధ్య వయసుగల వారు దారిద్ర రేఖ దిగువ కేటగిరికి చెందిన వారు ఈ రుణాలకు అర్హులన్నారు. అంతేకాకుండా ఆసక్తి గలవారు ఏప్రిల్ 14 నుండి మే పదో తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు . దరఖాస్తు చేసుకున్న వారు చిన్న గొట్టిగల్ మండల పరిషత్ కార్యాలయం నందు మూడు చెట్లు అప్లికేషన్లు అందజేయాలని ఆయనతెలిపారు.



## మహానంది గుడి వెనకాల ఉరివేసుకొని ఆత్మహత్య

**మహానంది ఏప్రిల్ 22 సూర్య న్యూస్** మహానంది ఆలయం వెనక ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. ఇతను తెలంగాణకు చెందిన సిద్దిపేట జిల్లా మల్లేపల్లి కి చెందిన కేబుల్ ఆపరేటర్ మాల చిన్న, భోజరాజు అని గుర్తించారు. స్నేహితులతో కలిసి మహానందికి వచ్చారు. ఈ క్రమంలో ఏమైందో తెలియదు కానీ గుడి వెనకాల వాటర్ పైకి వెక్కి ట్యాంక్ మెట్ల మార్గంలో ఉరి వేసుకున్నాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.



## పి.హెచ్.ఆర్.సి గుర్తింపు కార్డులు పంపిణీ

**యాడికి ఏప్రిల్ 22 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కోన రోడ్డు ప్రధాన కూడలిలో ఉన్న పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫీసులో మంగళవారం పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పేరం సుధాకర్ రెడ్డి, పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి,పీపుల్ హ్యూమన్ రైట్స్ జిల్లా లేబర్ వింగ్ పార్లమెంటు ప్రెసిడెంట్ రంగారెడ్డి,, ఆధ్వర్యంలో ఐడీ కార్డులు, పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్య లను గుర్తించి, వారికి అన్ని విధాల సాయం అందించాలని సభ్యులకు సూచించారు. అదేవిధంగా ఈ విషయం గుర్తించి ప్రజలు తమ సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం తమ వంతు సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు కె. బి. డి రామిరెడ్డి, లింగం చంద్రశేఖర్,కుండా లక్ష్మీనారాయణ,కాల్వ శ్రీనివాసులు, తిరుమలేశు, దాసరి గణేష్, మూలింటి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# జగ్గంపేటలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పుడమి తల్లి ఆయుష్ ను పెంచుకుందాం మాజీ గవర్నర్ కొత్తకొండబాబు

**జగ్గంపేట ఏప్రిల్ 22సూర్య న్యూస్:** భూమిని కాపాడుకున్నప్పుడే మానవాళికి మనుగడని వాకర్స్ హెల్త్ క్లబ్ ఫౌండర్, మాజీ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. ధరిత్రి దినోత్సవ సందర్భంగా జగ్గంపేట అగ్నిమాపక కేంద్రం వద్ద జగ్గంపేట వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త కొండబాబు, ఎమ్మార్వో రమేష్, అగ్నిమాపక అధికారి ఎస్ లక్ష్మణరావు, ఎలక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి మానవులకే కాదు కోట్లాది జీవరాసులకు మొక్కలకు నిలయమని భూమిపై ఏ జీవి అయినా ప్రాణాలతో జీవించాలంటే గాలి, నీరు, ఆహారం అవసరమని మరి భూమిని నాశనం చేస్తుంటే ఈ వనరులన్నీ తరిగి పోతాయని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి మరింత హాని కలుగుతుందని ఇప్పటికే నీరు, ఆహారం కొనుక్కుంటున్నామని భవిష్యత్తులో గాలిని కూడా కొనుక్కునే పరిస్థితి వస్తుందని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు భూమిని నాశనం చేస్తున్నాయని దీనివల్ల అధిక వరదలు, భూకంపాలు, వాతావరణంలో మార్పులు గోబుల్ వార్మింగ్ వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఇప్పటికే ఓజోన్ పొరదెబ్బతిన్నని దీనివల్ల అధిక ఎండలు, అధిక వర్షాలు, గడ్డకట్టించే చలి ఇవన్నీ గత దశాబ్ద కాలంగా క్రమక్రమంగా జరుగుతున్న మార్పులు మనిషి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఇప్పటికైనా భూమి సమస్యలు పట్టించుకోకపోతే మరెన్నో ప్రమాదాలు చవి చూడవలసి వస్తుందని కొత్త కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట సాయిరాం, తోలేటి సూర్యనారాయణ, ముమ్మిడివరపు సురేష్, చంద్రమౌళి వెంకట శాస్త్రి, వి నాగసత్య, మానేపల్లి సతీష్, డి ఉదయభాస్కర్, మాతంశెట్టి సాయిబాబా, రామిశెట్టి చంద్రశేఖర్, కే వి వి శేఖర్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
బుధవారం 23 ఏప్రిల్, 2025

## కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ

### రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన





ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా ఏడాది నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళ వారం కూడా యధావిధిగా అయన సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, డాక్టర్ వనజా, రామసేన సిబ్బంది, వెంకన్న, రాజేంద్ర, వీరబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

### ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగ

## విద్యార్థుల చేసన్ డయల్

### నన్నయ లో సన్ డయల్ ను ప్రారంభించిన వీసీ

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 22సూర్య న్యూస్:-** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగ విద్యార్థులచే సూర్యుని గమనం ద్వారా సమయాన్ని తెలిపే సన్ డయల్ (నీడ గడియారం) ను నిర్మించారు. విశ్వవిద్యాలయ చాళుక్య ద్వారం వద్ద






ఏర్పాటు చేసిన సన్ డైల్ ను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పూర్వం రోజుల్లో సూర్యుని నీడ ఆధారంగానే సమాయాన్ని చెప్పేవారని సూర్యుని గమనం ద్వారా సమయాన్ని తెలిపే ఈ నిర్మాణాన్ని పలభా యంత్రము లేదా నీడ గడియారం గా పిలుస్తారని చెప్పారు. ఇది గోదావరి ప్రాంతంలోని అన్నవరం, ద్రాక్షారామంలో ఉందని, మన ప్రాంతంలోని విశ్వవిద్యాలయంలో విద్యార్థులచే దీనిని నిర్మించామన్నారు. సమతలముగా ఉండే పలభాయంత్రముపై సూర్యుని గమనము వలన ఏర్పడే నీడ ద్వారా సమయాన్ని నిర్ధారిస్తారని, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమయాన్ని సూచిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో తొలిసారి సన్ డయల్ ఏర్పాటు చేసినది ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కావడం గర్వకారణంగా ఉందన్నారు. ఫిజిక్స్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. రాజశేఖర్, బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్. మురళి మోహన్ మార్గదర్శకంలో ఫిజిక్స్ విద్యార్థులు బి.శ్యామలాదేవి, పి. కావ్య తనుశ్రీరెడ్డి, కె. బిందుప్రియ, ఎన్.దుర్గాభవాని,కె. జయప్రశాంత్ లు సన్ డయల్ నిర్మాణాన్ని చేపట్టారని అన్నారు. సృజనాత్మకతకు నెలవైన విశ్వవిద్యాలయంలో చక్కని నిర్మాణాన్ని చెపట్టిన విద్యార్థులను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ డా.ఎం.మోహన్ బాబు ఐఆర్ఎస్., ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే

## సీసీ రోడ్డు శంకుస్థాపన

**రాజమహేంద్రవరం(రూరల్) ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, అభివృద్దే తన ధ్యేయమని, ఎన్టీఆర్ కాలనీ నందు త్వరితగతిన మౌలిక



సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఈరోజు వేమగిరి శివారు ఎన్టీఆర్ కాలనీ నందు మండల పరిషత్ నిధులు 20 లక్షల రూపాయలు మరియు పంచాయతీ నిధులు 30 లక్షల రూపాయలు మొత్తం కలిపి 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ప్రజల్ని పూర్తిగా దగా చేసిందని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా సెంటు స్థలాన్ని కేటాయించి ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నామని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ముందుకెళుతున్నామని అన్నారు. ఎన్టీఆర్ కాలనీ నందు ఈరోజు 50 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్డు కి అనుసంధానంగా నూతన సీసీ రోడ్డు నిర్మించేందుకు శంకుస్థాపన చేసుకున్నామని, అలాగే గ్రామంలో మరొక 75 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. 50 లక్షల రూపాయలతో రోడ్డు మొత్తం పూర్తి కాదని వర్షాకాలం వచ్చేనాటికి ప్రజలు ఇబ్బంది పడకుండా దగ్గరలో నూతనంగా వేసిన లేఔట్ రోడ్లకు అనుసంధానం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ కాలనీ నందు మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ఒక కోటి రూపాయలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో ఉన్న కామన్ సైట్ నందు వాటర్ ట్యాంక్ నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేయాలని, త్వరితగతిన ట్యాంకు పూర్తి చేసే విధంగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక బుద్ధ విహార్ నందు పార్కును శుభ్రపరిచి మరింత ఆహ్లాదకరంగా ఉండేలా మంచి మొక్కలతో పార్కును మరింత సుందర వనంగా తీర్చిదిద్దాలని, పార్కును సుబ్రపరిచేందుకు తన వంతుగా 25000 రూపాయలు విరాళాన్ని బుద్ధ విహార్ నిర్వాహకులు జగదీశ్వరరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### : రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ లు ఇవ్వాలి :- ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు







**కర్నూలు/నంద్యాల ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం రామకృష్ణ పిజి కాలేజీ ఆడిటోరియం నందు మంత్రి ఫరూక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీయూ డబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను వివరించారు. మంత్రి ఫరూక్ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. జర్నలిస్టులు పేదవారని, వారికి ఇంటి స్థలాలతో పాటు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు, జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని, నంద్యాలలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతోపాటు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు తగిన స్థలాన్ని కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్ లాల్ మాట్లాడుతూ నంద్యాల జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని మంత్రి ఫరూక్ ను కోరారు. స్థలం కేటాయిస్తే తన వంతుగా ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ఆయన ప్రకటించారు. అనంతరం మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, సీనియర్ పాత్రికేయులు జనార్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,ఏపీయూడబ్ల్యుజే కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస గౌడ్, ఐజెయు నాయకులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, మద్దిలేటి, పాత్రికేయులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ లాల్, వాసు, నాగేంద్ర, సుబ్బయ్య లను రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సన్మానించారు.

### అకాల వర్షంతో దెబ్బతిన్న పంటల రైతులను పరామర్శించిన

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 22 సూర్య న్యూస్** నియోజకవర్గంలోని రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో మూడు రోజుల క్రితం అకాల వర్షాల వల్ల పంట నష్టం వల్ల ఇబ్బంది






పడుతున్న రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు ఆలమూరు గ్రామంలో త్యాగల్మరి మండలం చిన్న వంగలి పెద్ద వంగలి గ్రామాలలో ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో రైతులు బొప్పాయి అరటి పంటలను చాలా వరకు నష్టపోయారు కేవలం రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలోనే 80 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని అరటి 20 ఎకరాలు అలాగే బొప్పాయి ఆకు తోట ఇలా చాలా వరకు పంట నష్టం జరిగిందని కేంద్ర ప్రభుత్వంలో గతంలో ఎకరాకు అరటికీ 25000 బొప్పాయికి 15000 ఇచ్చేవారు ఇప్పుడు అరటికీ 35000 బొప్పాయికి 25000 కేంద్రం పెంచడం జరిగింది. హెక్టారు రైతుకు ఇది సరిపోకుంటే కలెక్టర్ గారితో మాట్లాడి మన ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక సంబంధించిన అధికారులతో మాట్లాడి ఎక్కువ వచ్చేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు నష్టపోయిన రైతులందరికీ త్వరగా అమౌంట్ వచ్చేలాగా చూసి మళ్లీ రైతులందరూ పంటలు వేసుకునే లాగా దగ్గర ఉండి చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు గత వైసిపి ప్రభుత్వం లో రైతులను పట్టించుకునే నాధుడే లేదు ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అలా కాదు నష్టపోయిన రైతులందరికీ కచ్చితంగా త్వరగా అమౌంటు వచ్చేలాగా చూస్తారని రైతులను పట్టించుకునే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది టిడిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అఖిలప్రియ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

### కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట ఏప్రిల్ 22సూర్య న్యూస్:** స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని ప్రభుత్వ సామాన్య హాస్పిటల్(కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ను ఆకస్మిక తనిఖీ చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు,



ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా రోగులను స్వయంగా పలకరించి, వారి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని వారికి అందుతున్న వైద్యం, ఆహారం, పారిశుధ్యం తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని వార్డులు ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్ ను ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించి వారికి అనారోగ్య సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, కోడూరి రమేష్, ముక్క పాలు బాబు, కొత్త ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి

## పెట్టుబడుదారులకు ఆహ్వానం



**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** జిల్లాలో టూరిజం ప్రాంతాలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానంలో అభివృద్ధి చేసేందుకు పెట్టుబడు దారులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఆదోని రామజల చెరువు, గాజులదిన్నె దామోదరం సంజీవయ్య సాగర్ ప్రాజెక్ట్,తుగ్గలి మండలం, ఎర్రగుడి గ్రామం వద్ద అశోకుని శిలాశాసనాలు, ఆదోని మండలంలోని బనవాసి గ్రామం, పెద్దతుంబళం జైన్ దేవాలయం, కల్లూరు మండలం లక్ష్మీపురం వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ జగన్నాథగట్టు, ఓర్వకల్లు రాక్ గార్డెన్, గార్గేయపురం చెరువు ప్రాంతాలను పర్యాటక పరంగా రెస్టారెంట్లు, రిసార్ట్స్, పార్క్ లు తదితర నిర్మాణాలను అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులు జిల్లాలోని టూరిజం ప్రాంతాలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానంలో అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..పూర్తి వివరాలకు 6309942034 మొబైల్ నెంబర్ ను సంప్రదించగలరని కలెక్టర్ వివరించారు.

## కర్నూలు రేంజ్ పోలీసులకు క్రీడా పోటీలు

**కర్నూలు ఏప్రిల్ 22సూర్య న్యూస్ :** క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసేందుకే ఈ క్రీడా పోటీలు.క్రీడా పోటీలను ప్రారంభించిన





ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు జరగనున్నాయి.ఆయా రేంజ్ లనుండి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నారు. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ల ఆధ్వర్యంలో ఈ క్రీడల పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న పోలీసు సిబ్బందికి అవకాశం కల్పించారు.ఈ సంధర్భంగా కర్నూలు కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాలు రేంజ్ పోలీసులకుకర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో క్రీడల పోటీలు జరుగుతున్నాయి.ఈ క్రీడల పోటీల ఎంపిక 3 రోజుల పాటు జరగనున్నాయి.పుట్ బాల్,వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్, క్రికెట్, బాస్కెట్ బాల్ వంటి వివిధ క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నారు.పోలీసు సిబ్బందికి క్రీడలు మరియు వ్యాయామం చాలా అవసరం, ఇది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు, కర్నూలు,నంద్యాల,కడప,అన్నమయ్య జిల్లాల పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# చలమ రేంజ్ లో వన్యప్రాణులకు రక్షణ కరువు..!

**మహానంది ఏప్రిల్ 22 సూర్య న్యూస్** చలమ రేంజిలో వన్యప్రాణులకు రక్షణ కరువైనట్లు తెలుస్తుంది. గాజులపల్లె ,బసాపురం, పచ్చర్ల తదితర అటవీ సమీప గ్రామాల నుంచి కొందరు వేటగాళ్లు అటవీ ప్రాంతంలోనికి ప్రవేశించి వన్యప్రాణులను వేటాడుతున్నట్లు సమాచారం. ఇటీవల బసాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో 2 వన్యప్రాణులను వేటాడి వధించిన అనంతరం వాటి మాంసాన్ని విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వన్య మృగాలు వేసవి కావడంతో నీటి కోసం నీటి కుంటల వైపు రావడం సహజం. దీనిని ఆసరాగా చేసుకుని వేటగాళ్లు వన్నె మృగాలను ఉచ్చులు మరియు ఇతర మార్గాల ద్వారా వేటాడి వధించి మాంస విక్రయాలు యదేచ్చగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. దీనికంతటికి అటవీ శాఖలో పనిచేసే ఒక స్థాయి ఉద్యోగి మామూళ్ల మత్తులో పడి వేటగాళ్లకు వత్తాసు పలుకుతూ వారిని తమ వెంట వేసుకొని కాపాడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అటవీ శాఖలో పనిచేసే ఆ స్వామికి ముడుపులు చెల్లిస్తే అటవీ ప్రాంతంలో ఎలాంటి పని అయినా చేసుకొని వెళ్లడానికి అనుమతి ఉంటుంది అనే ప్రచారం ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఆ స్వామి అనుమతి లేకుండా



అటవీ ప్రాంతంలోకి ప్రవేశిస్తే కేసులు నమోదు చేయించి వేధిస్తారు అనే విమర్శలు వినవస్తున్నాయి. వెదురు ఇతర కలప తో పాటు వన్యప్రాణుల వేట వరకు అన్ని ఆ స్వామి కనుసనల్లోనే జరుగుతున్నాయని ఆరోపణలు ,విమర్శలు వెల్లువెత్తుతున్న అటవీశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చలమ రేంజిలో నిరంతరం అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేట జరుగుతున్న అటవీ శాఖ వర్గాలు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారు అనేది నిర్వివాదాంశంగా మారినట్లు తెలుస్తుంది. వన్యప్రాణుల వేటకు నాటు తుపాకులు కూడా వేటగాళ్లు ఉపయోగిస్తున్నట్లు ప్రచారం ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఆ స్వామి కరుణాకటాక్షాలతో ఇదంతా జరుగుతున్నట్లు ప్రచారం. ఇటీవల బసాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో రెండు వన్య మృగాలను వేటాడిన అనంతరం వాటి మాంసాన్ని తీసుకొని పోయి విక్రయించారని, కానీ వాటి చర్మాన్ని అక్కడే వదిలేసి పోయారు అనే అంశం చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. ఆ స్వామి కరుణ కటాక్షం ఉన్నాయి కాబట్టే అక్కడ వదిలేసిన వన్యప్రాణి చర్మం అంశం బయటికి పొక్కకుండా జాగ్రత్త పడినట్లు తెలుస్తుంది. అటవీ శాఖ గస్తీ... కుస్తీగా మారిందా లేక కులాసాగా చూస్తూ తమ జేబులు నింపుకొని తమ కడుపులు నిండాయని భావించి వన్నె మృగాల కడుపులు చీల్చి వాటి మాంసాన్ని క్రయ, విక్రయాలకు పాల్పడిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.